www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
12 జూలై 2023
సంపుటి:1 సంచిక:262

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



# రాష్ట్రంలోని నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది


## చేనేత జౌళి శాఖ పైన మంత్రి కేటీఆర్ సమీక్ష సమావేశం.

- ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని వారోత్సవాలు
- శిల్పారామాల్లో టెక్స్టైల్ శాఖ తరపున మ్యూజియాలు
- నేతన్నల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల సమీకరణ
- ఆర్టీసీ, రైల్వే ద్వారా హ్యాండ్లూమ్ ఉత్పత్తుల మార్కెటింగ్

**హైదరాబాద్ - విశాల భారతి :**

చేనేత జౌళి శాఖ పైన తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కే. తారకరామారావు ఈరోజు సుదీర్ఘ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో టెక్స్టైల్ శాఖ ఉన్నతాధికారులు వివిధ విభాగాల ఇన్చార్జిలు హాజరయ్యారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరిపేలా టెక్స్టైల్ శాఖ అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా నేతన్నలకు కేంద్రంగా ఉన్న ప్రాంతాల్లో వారం రోజులపాటు వివిధ

..మిగతా 2 లో



## వైభవంగా ఫలహారం బండి ఊరేగింపు

### పాల్గొన్న మంత్రులు సత్యవతి రాథోడ్,తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్విశాల భారతి:** సికింద్రాబాద్ మొండా మార్కెట్ డివిజన్ లో ఫలహారం బండిని మంత్రులు సత్యవతి రాథోడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి హారతి ఇచ్చి మంత్రి సత్యవతి రాథోడ ్ప్రత్యేక పూజలు చేసారు.మహంకాళి బోనాలలో ఫలహారం బండి ఊరేగింపు ముందు పోతురాజులు, వివిధ వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## మల్లవల్లి పారిశ్రామికవాడ నిర్వాసితులకు అండగా నిలుస్తాం

### బాధిత రైతులకు అవసరమైన న్యాయ సహాయం అందిస్తాం

జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్

2 లో






## వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.

**కాగజ్ నగర్విశాల భారతి:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లోని సంతోష్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం సిర్పూర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం

..మిగతా 2 లో




## లాకప్ డెత్‌లు, నిందితులపై దాడులు

- మెయిల్‌లో వచ్చిన ఫిర్యాదులను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు

2 లో



## నీటి పారుదల, ఇతర శాఖల్లో వీఆర్ఏలను సర్దుబాటు చేయండి

- వీఆర్ఏలు, వీఏవోల సర్దుబాటుపై ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష
- చర్చల కోసం కేటీఆర్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- విద్యార్హతలు, సామర్థ్యాల మేరకు సర్దుబాటు చేయాలని ఆదేశం
- వీఆర్ఏలతో చర్చించి తమ అభిప్రాయాలను సేకరించాలని సూచన

**తెలంగాణ బ్యూరో- విశాల భారతి:**

వీఆర్ ఏల సర్దుబాటుపై సమీక్ష నిర్వహించి సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. వీఆర్ఏల విద్యార్హతలు, సామర్థ్యాల మేరకు సర్దుబాటు చేయాలని ఆదేశించారు. నీటి పారుదల, ఇతర శాఖల్లో వీఆర్ ఏలను సర్దుబాటు చేయాలని సీఎం సూచించారు. వారి సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని.. వివిధ శాఖల అధికారులకు తెలిపారు. ప్రగతిభవన్‌లో వీఆర్ ఏల సర్దుబాటు, క్రమబద్ధీకరణపై ముఖ్యమంత్రి అన్ని శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసీఆర్ కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులు వీఆర్ ఏలతో చర్చించి తమ అభిప్రాయాలను సేకరించాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఆ తర్వాత వారి అభిప్రాయం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీఆర్ఏలతో చర్చల కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఉపసంఘం మంత్రి కేటీఆర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన.. ఈ ఉపసంఘంలో మంత్రులు జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్ సభ్యులుగా ఉంటారని కేసీఆర్ పేర్కొన్నారు. ఉపసంఘం రేపటి నుంచే వీఆర్ఏలతో చర్చలు జరపనుంది. ఆ చర్చల అనంతరం ఉపసంఘం సూచనల ప్రకారం నిర్ణయాలు తీసుకొని.. వీఆర్ ఏల సేవలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతికుమారికి సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ఉపసంఘం కసరత్తు పూర్తయి తుది నివేదిక తర్వాత మరోమారు చర్చించి.. తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మొత్తం ప్రక్రియ వారం లోపు పూర్తి కావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు, ఉపసంఘానికి ఆజ్ఞ జారీ చేశారు. అలాగే సచివాలయంలో గుడి, మసీదు, చర్చి ప్రారంభ తేదీలపైనా కూడా అధికారులతో కేసీఆర్ చర్చించారు.

**పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ :**
పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాలుగేళ్లు పూర్తి చేసుకున్న జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలని

..మిగతా 2 లో

## తెలంగాణలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కారే

- బీఆర్ఎస్‌ని ఎదుర్కొనేది బీజేపీనే
- బీజేపీ నేత, ఎంపీ లక్ష్మణ్

**హైదరాబాద్విశాల భారతి;** రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరిందని.. దేశంలోనే అవినీతి ప్రభుత్వం బీఆర్ఎస్‌దేనని రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని తెలిపారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల పాలన ప్రగతి నివేదికను ప్రజల ముందు ఉంచారని అన్నారు. రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి బీజేపీకి తప్పా ఏ పార్టీకి లేదని చెప్పారు. దక్షిణాదిలో అనేక పర్యాయాలు కర్ణాటకలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని.. అలానే తెలంగాణలో కూడా అధికారంలోకి తీసుకువచ్చేందుకే కృషి చేస్తారని పేర్కొన్నారు. దీనికోసమే జాతీయ నాయకత్వం ప్రకాష్ జవదేకర్‌ను రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీగా, సునీల్ బన్సల్‌ను సహా ఇంచార్జీగా నియమించారని గుర్తు చేశారు. వరంగల్ లో ప్రధాని పర్యాటన తరవాత అధికారంలోకి వస్తామనే విశ్వాసం కలిగిందని

..మిగతా 2 లో





## రైతులతో రాజకీయం చేయడం తగదు

- పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి

2 లో



## పంచాయతీ ఎన్నికల్లో టీఎంసీ హవా

### 28,985 సీట్లు గెలుపొందిన అధికార పార్టీ

### రెండో స్థానంలో బీజేపీ

**నేషనల్ బ్యూరో-విశాల భారతి:**

బెంగాల్ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. 28,985 సీట్లు గెలుపొందిన టీఎంసీ.. మరో 1,540 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. 7,764 స్థానాల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ.. మరో 417 స్థానాల్లో ముందంజలో ఉంది. 2,022 పంచాయతీ స్థానాలు గెలుపొందిన కాంగ్రెస్.. మరో 139 సీట్లలో ఆధిక్యంలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక సీపీఐ(ఎమ్) పార్టీ 2,409 స్థానాల్లో విజయం సాధించింది. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి

..మిగతా 2 లో



## మల్లవల్లి పారిశ్రామికవాడ నిర్వాసితులకు

# అండగా నిలుస్తాం

**విశాలభారతి- ఆంధ్రప్రదేశ్:**
మల్లవల్లి పారిశ్రామికవాడ కోసం సేకరించిన భూములకు సంబంధించి 124మంది రైతులకు ఇప్పటికీ పరిహారం అందించకుండా వేధింపులకు గురి చేస్తున్న తీరు పాలకుల నియంతృత్వ ధోరణికి అద్దంపడుతోందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. 2016లో పారిశ్రామికవాడ కోసం సేకరించిన 14వందల ఎకరాల్లో ఇప్పటికీ 302 ఎకరాలకు పరిహారం ఇవ్వకపోవడంతో ఆ భూములపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డునపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పరిహారం కోసం ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగితే కులాలవారీగా, ప్రాంతాలవారీగా విడదీసి మాట్లాడటం దురదృష్టకరం అన్నారు. ఏలూరులో ఉన్న పవన్ కళ్యాణ్ ని కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని మల్లవల్లి పారిశ్రామికవాడ నిర్వాసితులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమకు పరిహారం ఇప్పించాలని నిరసన తెలిపితే హత్యాయత్నం కేసులు నమోదు చేసి జైలుకు పంపించారని, తప్పుడు కేసులతో వేధిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "జీవనాధారమైన భూమిని కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వడం ప్రభుత్వ విధి. పరిహారం అడిగిన రైతులను కులాలు, ప్రాంతాలవారీగా విడదీసి మాట్లాడటం, ఓటు బ్యాంకుగా చూడటం దురదృష్టకరం. కాయకష్టంతో పంట పండించే రైతుకి కులం అంటగట్టడం ఏమిటి? మల్లవల్లి భూనిర్వాసితులకు జనసేన అండగా నిలుస్తుంది. అన్యాయంగా అకారణంగా కేసులు పెట్టి, దాడి చేసి వేధించడం అమానుషం. వారికి అవసరమైన న్యాయ సహాయాన్ని కూడా అందిస్తాం. క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళి బాధిత రైతులతో సమావేశం నిర్వహిస్తాను. టీడీపీ హయాంలో ఇచ్చారు కాబట్టి మల్లవల్లి రైతుల పోరాటానికి మద్దతు తెలపాలని చెబుతానన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మొదటిపేజీ తరువాయి**
పెట్టుకొని కేసీఆర వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. సిర్పూర్ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆగడాలు, అవినీతి అక్రమాలను ఎక్కడికి అక్కడ ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు రెండు రహస్య అజెండాతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి పాలన గాలికొదిలేసి, మత విద్వేషాలు రెచ్చగొట్టి ముస్లిం మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.పేద పిల్లలకు అంతర్జాతీయ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతోనే అత్యున్నత ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు విసిగెత్తిపోవడంతో ఆ పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా పార్టీ శ్రేణులు సంసిద్ధులుగా ఉండాలన్నారు.ప్రతీ బూత్‌లోనూ ఓటరు జాబితా నిశితంగా పరిశీలించాలన్న ఆయన వచ్చే ఐదు నెలలు కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నించాలని సూచించారు. దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడే పార్టీ బీఎస్పీ నన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కేసీఆర్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు.

## తెలంగాణలో రాబోయేది

# డబుల్ ఇంజిన్ సర్కారే

**మొదటిపేజీ తరువాయి**
చెప్పారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని అన్నారు. తెలంగాణలో అవినీతి తారాస్థాయికి పెరిగిపోయిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బహిరంగంగా కడియం శ్రీహరి దోచుకున్నారని ఆరోపిస్తే.. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ మళ్లీ బీఆర్ఎస్ గూటికే వెళుతుందని ఎద్దేవా చేశారు. అన్ని రాష్ట్రాల సీఎంలు కేంద్ర అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అవుతున్నారని.. అవినీతి వల్లే కేసీఆర్, ప్రధానికి ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. దళిత బంధు పథకంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని.. ఒకరి అవినీతిని ఒకరు బయట పెట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వ సొమ్ముతో పార్టీ ప్రచారం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ ఏమైందని.. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని మాట తప్పి మోసం చేశారని అన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి కనీస మానవత్వం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మాటలు మార్చుతారని.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలు అంటే, ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రెడ్డి 24గంటలు ఇస్తామంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వేరుకాదని అన్నారు.

## రైతులతో రాజకీయం చేయడం తగదు

**-పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి**

**వికారాబాద్‌విశాల భారతి:** ఉచిత విద్యుత్తు పై పీసీసీ అధ్యక్షుడి మాటలను వక్రీకరించడం లో మీరు ఆరితెరోచ్చు, కానీ వాస్తవాలను మార్చలేరనీ ఇది గమనించాలని, రైతులతో రాజకీయం చేయడం తగదని ముందు ఋణ మాఫీ చేసిన తర్వాత మాట్లాడాలని మంత్రి కేటిఆర్ నీ పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి డిమాండు చేశారు బీఆర్ఎస్ బీజేపీ కి "బి" టీం అని మరోసారి నిరూపితమైందన్నారు.రేపు రాహుల్ గాంధీ గారిపై అనర్హత వేటుకు నిరసనగా "సత్యాగ్రహ దీక్ష" పిలుపుని నీరుగార్చాలని, ఉచితవిద్యుత్ పైకి దృష్టి మరల్చాలని ప్రయత్నిస్తుందని,బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందని వాపోయారు.12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్న విషయం ఏ సబ్ స్టేషన్ కు వెళ్లినా తెలుస్తుందని, తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి రాష్ట్రాన్ని ,రాష్ట్ర ప్రజలను బలిపెట్టిన ఘనుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో టీఎంసీ హవా

**మొదటిపేజీ తరువాయి**
మరో రెండు రోజులు పట్టే అవకాశముందని రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్లలెక్కింపు ప్రారంభం కాగా.. పలు చోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నాయి. డైమండ్ హార్బర్‌లోని ఓ కౌంటింగ్ కేంద్రంపై దుండగులు బాంబులు విసిరారు. అయితే ఈ దాడిలో ఎవరికీ ఏమీ కాలేదని పోలీసులు తెలిపారు. హావ్‌డాలోని కౌంటింగ్ కేంద్రాన్ని స్థానికులు ముట్టడించగా.. పోలీసులు లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 74వేల పంచాయతీ స్థానాలకు గత శనివారం పోలింగ్ జరిగింది. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 339 కేంద్రాల వద్ద కౌంటింగ్ కొనసాగుతోంది. ఈ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించారు. రాష్ట్ర, కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు.

## రాష్ట్రంలోని నేతన్నల సంక్షేమానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటిపేజీ తరువాయి**
కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రి కేటీఆర్ అధికారులకు సూచించారు. నేతన్న చేయూత నేతన్నకు బీమా కార్యక్రమాన్ని మరింతగా విస్తృతపరచాలన్న కేటీఆర్, చేనేత మిత్ర పథకాన్ని మరింత సరళీకరించేందుకు ఉన్న వివిధ అంశాలను అంశాలపైన వివరాలు అడిగి తెలుసుకున్నారు.



రాష్ట్రంలోని నేతన్నల యోగక్షేమాల కోసం తాము కట్టుబడి ఉన్నామన్న కెటిఅర్, టెక్స్టైల్ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు మరింతగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను మరింతగా నేతన్నల్లోకి తీసుకుపోయేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలతో పాటు, ఇతర కార్యక్రమాలను కలిపి చేనేత వారోత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో నేతన్నలతో పాటు, చేనేత ఉత్పత్తుల పట్ల ఆసక్తి చూపించే పలు సంస్థలు, వ్యక్తులను, రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని సూచించారు.
ఈ సమీక్ష సమావేశం సందర్భంగా నేతన్నలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపైన మంత్రి కేటీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేతన్నల కోసం చేపట్టిన నేతన్నకు చేయూత, నేతన్నకు బీమా వంటి కీలకమైన కార్యక్రమాలు పురోగతిని సమీక్షించారు.
రాష్ట్రంలో ఉన్న హ్యాండ్లూమ్ సొసైటీల పనితీరును మరింతగా మెరుగుపరిచి, అందులో సభ్యులుగా ఉన్న నేతన్నల స్థితిగతులను మెరుగుపరిచేందుకు టెక్స్టైల్ శాఖ ద్వారా తీసుకోవాల్సిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలోని నేతన్నల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల సమీకరణ గురించి ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న వివిధ అంశాలను అవకాశాలను చర్చించారు.
హైదరాబాద్ నగరంలో ఏర్పాటుచేసిన శిల్పారామాల్లో టెక్స్టైల్ శాఖ తపపున మ్యూజియంలను ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటినుంచే ప్రారంభించాలని కేటీఆర్ అధికారులకు ఆదేశించారు. దీంతోపాటు ఆర్టీసీ మరియు దక్షిణ మధ్య రైల్వేను సంప్రదించి హ్యాండ్లూమ్ ఉత్పత్తుల మార్కెటింగ్ కు అవసరమైన సహకారాన్ని తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నేతన్నల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, వాటి పనితీరు, అమలు, ఫలితాలు, అయా కార్యక్రమాల్లో అవసరమైన మార్పు చేర్పులకు సూచించేందుకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి సంస్థలతో ఒక అధ్యయనాన్ని చేయించాలని కేటీఆర్ టెక్స్టైల్ శాఖ అధికారులకు సూచించారు.

## నీటి పారుదల, ఇతర శాఖల్లో వీఆర్‌ఏలను

# సర్దుబాటు చేయండి

**మొదటిపేజీ తరువాయి**
నిర్ణయించుకున్నారు. సీఎం ఆదేశాలను మేరకు ప్రొబేషన్ పూర్తయిన కార్యదర్శుల పనితీరు పరిశీలించనున్నారు. మూడింట రెండొంతుల లక్ష్యం చేరుకున్న వారిని క్రమబద్ధీకరించాలని అధికారులు నిర్ణయించుకున్నారు.

**'అర్హులైన వీఆర్‌ఏలను వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తాం'**

తమను క్రమబద్ధీకరించడం సహా పలు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలంటూ ఇటీవల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 16 రోజుల పాటు సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. జేపీఎస్‌ల సమ్మెతో దిగివచ్చిన ప్రభుత్వం.. వారిని క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని.. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను సీఎం కేసీఆర్ ఆదేశించారు.



**వీఆర్‌ఏల క్రమబద్ధీకరణకు రంగం సిద్ధం, పదోన్నతులు వారికి మాత్రమే**

జేపీఎస్‌ల పని తీరు మదింపు చేసేందుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి, జిల్లా ఎస్పీ లేదా డీసీపీలు కమిటీలో సభ్యులుగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి కార్యదర్శి లేదా శాఖాధిపతి స్థాయి అధికారి జిల్లా కమిటీకి పరిశీలకుడిగా వ్యవహరించాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయిలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీ వేశారు. జేపీఎస్‌ల పని తీరుపై జిల్లా స్థాయి కమిటీ పంపిన ప్రతిపాదనలను.. రాష్ట్ర స్థాయి కమిటీ పరిశీలిస్తుంది. ఆ తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వీటిని నివేదిస్తారు. అనంతరం క్రమబద్ధీకరణ విషయమై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయనుంది.

## లాకప్ డెత్‌లు, నిందితులపై దాడులు

**మెయిల్‌లో వచ్చిన ఫిర్యాదులను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు**

**హైదరాబాద్‌విశాల భారతి:** ఈమెయిల్‌లో వచ్చిన రెండు పిల్ లను సుమోటోగా తీసుకొని హైకోర్టు విచారణ చేపట్టింది. అందులో రాష్ట్రవ్యాప్తంగా 369 పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. మరో 293 పోలీస్ స్టేషన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రక్రియ జరుగుతోందని నివేదించింది. పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు లేవని.. దానివల్ల లాకప్ డెత్‌లు, నిందితులపై దాడులు, వేధింపులు పెరుగుతున్నాయంటూ అందిన ఈమెయిల్‌ను హైకోర్టు సుమోటో పిల్‌గా పరిగణించింది. అయితే ఇదే అంశంపై సుప్రీంకోర్టులో విచారణ పెండింగులో ఉందని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించామని.. ఈనెలలో విచారణ ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో ఈ కేసు నడుస్తున్నందున.. ఈ అంశంపై ఇక్కడ వాదనలు చేయడం అవసరం లేదంటూ పిల్‌పై విచారణను సీజే ధర్మాసనం ముగించింది.

- నీరు తగ్గడంతో ఇన్ టెక్ వెల్ పంప్ హౌస్ లో పూడిక పనులు
- 74 గ్రామాలకు మిషన్ భగీరథ నీరు నిలిపివేత*
- ఇంకో ఐదు రోజులపాటు తిప్పలు తప్పదన్న అధికారులు
- బుధవారం నుంచి పాలేరు కు సాగర్ జలాలు



# అడుగంటిన పాలేరు చెరువు

**పాలేరు- విశాలభారతి**
:కలకల లాడే పాలేరు రిజర్వాయర్ నేడు నీరు లేక ధరిల వెంబడి ఖాళీగా దర్శనిమిస్తుంది. అయితే అధికారులు పాలేరు నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు మంచి నీటి సరఫరా నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ద్వారా నియోజక వర్గంలోని మొత్తం 84 గ్రామాలకు పాలేరు రిజర్వాయర్ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుంది. అయితే పూడిక పనులు జరుగుతుండడంతో 74 గ్రామాలకు నీరు నిలిపివేశారు. ఇంకో పది గ్రామాలకు జిళ్ళ చెరువు గ్రామం వద్ద ఉన్న ఫిల్టర్ పంపుల ద్వారా నీరు అందిస్తున్నారు. వేసవి దినాలలో పాలేరు లోని నీరు అత్యధిక భాగం ఎండిపోయి సాగర్ నుంచి జలాలు రాక బీడుగా మారింది.అక్కడక్కడా కోపులలో ఉన్న నీరు అవసరాలకు సరిపోయేటంత ఉన్నా మిషన్ భగీరథ ఇన్ టెక్ వెల్ లో పూడిక ఉన్నందున ఆ పూడిక తొలగించదానికి పనులు చేపడుతున్నందుకు నియోజక వర్గంలో మిషన్ భగీరథ నీళ్లు నిలిపివేశారు.

**అధికారుల వివరణ**

ఇన్ టెక్ వెల్ లో మట్టి,పూడిక ఉండడం వలన ప్రతిసారి మోటర్ చెడుతుండడంతో చెరువులో నీళ్లు తగ్గడం వలన పూడిక తీయడం కొరకు 74గ్రామాలకు ఇంకో 5 రోజులలో నీళ్లు వదలటానికి స్పీడ్ వర్క్ తో పని చేస్తున్నామన్నారు. దీనికి పలు గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని కోరారు. పాలేరు చెరువుకు సాగర్ నీళ్లు బుధవారం నుంచి వస్తాయని తెలిపారు.








తండ్రిని చంపిన కేసులో దోషికి

## యావజీవ శిక్ష విధించిన కోర్టు

**తుర్కపల్లివిశాలభారతి:** తుర్కపల్లి మండలం మర్రికుంట తండా తాలూకా గొల్లగుడెం గ్రామం చెందిన ధరావత్ నరేందర్ వయసు 28సం.లు వృత్తి డ్రైవర్ ని 2018 వ సంవత్సరంలో తన తండ్రి జలం ని చంపిన కేసులో అరెస్టు చేయడం జరిగింది. క్రై నం. 79/2018 అండర్/సెక్షన్ ఐపిసి 302 కింద అప్పటి తుర్కపల్లి పి ఎస్ ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగింది. అడిషనల్ పిపి దామోదర్ రెడ్డి, సిడిఓ పిసి బి.అశోక్ లు నిందితున్ని మంగళవారం రోజు భువనగిరి జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వాపర ఆధారాలు పరిశీలించిన జిల్లా అదనపు జడ్జి నిందితునికి యావజ్జీవ శిక్ష విధిస్తూ 5వేల రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది.

## అసలైన పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

- అఖిల భారత రైతు కూలి సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి సక్రు డిమాండ్.



**ఇల్లందువిశాలభారతి:** గార్ల మండల పరిధి లోని సేరిపురం దుబ్బ తండా గ్రామాల పట్టాల పంపిణీలో అవకతవకలకు పాల్పడ్డారని అర్హులైన వారికి కాకుండా కొంతమంది అనర్హులకు పట్టాలు పంపిణీ చేసినట్లు అభియోగాలు వస్తున్నాయని అన్నారు. తక్షణమే విచారణ జరిపించి అసలైన సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని అఖిల భారత రైతుకులి సంఘం (ఏఐకేఎంఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి సక్రు అధికారులను కోరారు. మంగళవారం సిరిపురం ఉమ్మడి గ్రామపంచాయతీ పోడు సాగుదారులకు సుమారు 30 మందికి పైగా గత ఏడాది ఆన్లైన్లో చేసుకుని వారికి హద్దులు జూయించి నావారి భూములకు పట్టాలు రాకపోవడంతో నిరసనగా ఇల్లందు క్యాంపు కార్యాలయం ముందు నిరసన తెలియజేసి ఎమ్మెల్యే లేనందున పి.ఏకి వినతిపత్రం సమర్పించడం జరిగింది.
అనంతరం పోడు సాగుదారులతో సక్రు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వకుండా వారి అనుచర వర్గానికి పట్టాలు ఇవ్వడం విచారకరమని దీనితో అసలైన హక్కుదారులు నష్టపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించి జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి అసలైన పోడు సాగుదారులకు పట్టాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. నక్క నరసింహారావు .వాసం రాజరత్నం తాటి .రాజయ్య మాలోతు దూప్ సింగ భూక్య లాలు భూక్య వెంకటేష్ .బచ్చలి ఈశ్వరమ్మ .అంజమ్మ బచ్చలి ఈశ్వరమ్మ . మూతి రవి బూర్కా .కొండయ్య కిన్నర. వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.





## నేడు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

- పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్.

**మహబూబాబాద్ విశాలభారతి:** నేడు జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. స్థానిక బట్టు అంజయ్య స్మారక భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం పూర్తిగా పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ అందలం ఎక్కిస్తుందనివారు విమర్శించారు. విద్యాసంస్థలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ విద్యార్థులకు అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు మనోజ్, అరవింద్, మహేందర్, ప్రణయ్, శ్యామ్, గోపాల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు గులాబీ పార్టీ కార్యకర్తల్లాగా పని చేయవద్దు

- టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి




**శాలిగౌరారంవిశాలభారతి:** శాలిగౌరారంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూమి విషయంలో ఎమ్మార్వో తో , స్థానిక పోలీస్ స్టేషన్ లో కార్యకర్త విషయంలో అనుచితంగా ప్రవర్తించిన SI పై టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం మాట్లాడారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో NSUI మండల అధ్యక్షులు లొడంగి మహేష్ భూ విషయంలో యంఆర్వో తో చర్చించి,అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో SI తో కిరణ్ మాట్లాడుతూ NSUI మండల అధ్యక్షులు లొడంగి మహేష్ భూ కేసు విషయంలో అన్నీ సక్రమంగా ఉన్నా సరే అధికార పార్టీ ఒత్తిడి మేరకు పని చేసి ప్రక్క ఊరు నుండి అధికార పార్టీ నాయకులు వచ్చి జేసీబి,డోజర్లతో భూమిని అక్రమంగా చదును చేసి ప్రశ్నించిన మహేష్ ను తీవ్రంగా కొట్టడమే కాకుండా తనపై కేసు బుక్ చేసి నేటి వరకు వారిపై ఎలాంటి కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు.వెంటనే ఈ విషయంపై చర్య తీసుకొని వెంటనే వారిపై కేసు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అధికారులు తమ పనిని చేయకుండా బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తల్లాగా పని చేయడం సరికాదని అన్నారు కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు దాడులు వేధింపులు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ మూడు నెలలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా ముందుకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞాన సుందర్,రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగేందర్, మండల పార్టీ అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ , పాకాల సతీష్ కట్లకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రూడాయిల్ చోరీ చేస్తున్న

## ముగ్గురి అరెస్ట్

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి వాగ్దేవి ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సోమవారం నాడు సాయంత్రం AP 31W 8582 నెంబర్ గల వాహనంలో క్రూడ్ ఆయిల్ నింపి ఇబ్రహీంపట్నం మండలము నోముల గ్రామంలో ఉన్నటువంటి తిరుమల ఆయిల్ కంపెనీకి పంపించడం జరిగింది. అయితే మార్గ మధ్యలో వాహనమును భువనగిరి రోడ్డులో నిర్మానుష్య ప్రదేశంలో ఆపిన డ్రైవర్ సంతోష్ ప్రసాద్, నగేష్ లతో కలిసి వాహనంకు వేసిన సీలు పగలగొట్టి ట్యాంకర్ నుండి 105 లీటర్ల ఆయిల్ చోరీ చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న కంపెనీ యాజమాన్యం పట్టుకునేందుకు ప్రయత్నించగా ప్రసాద్ అనే వ్యక్తి తప్పించుకున్నాడు. వాహనం డ్రైవరు సంతోష్, నగేష్ లు పట్టుబడడంతో పోలీసులకు అప్పగించడం జరిగింది. కంపెనీ యాజమాన్యం పి.చినబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. తప్పించుకున్న ప్రసాద్ అనే వ్యక్తి కూడా పట్టుబడినట్టు సమాచారం.



## రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

**నూతనకల్ విశాలభారతి:** రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వొద్దు 3 గంటలు కరెంట్ ఇస్తే చాలన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం సమంజసం కాదని బిఆర్ఎస్ మండిపడ్డరు. తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు నూతనకల్ మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం తెలియజేశారు. తక్షణమే రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ మండల ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ యూత్ మండల అధ్యక్షుడు బద్దం ప్రశాంత్ రెడ్డి, మొగ్గుల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్,యాదగిరి, వెంకన్న, పులుసు లింగమల్లయ్య బత్తుల సురేష్ వెంకన్న. మహేష్, ప్రవీణ్, నరేష్. పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో కరెంటు కార్చిచ్చు

రేవంత్ వ్యాఖ్యలతో వచ్చిన గాలీ పాయే



**నిజామాబాద్ బ్యూరో విశాలభారతి:** మూడు రోజుల నిరసనకు పిలుపునిచ్చిన కేటీఆర్.. ఆత్మసంరక్షణలో కాంగ్రెస్ శ్రేణులు.. సమర్థించుకునేందుకు యత్నం... రైతుల ఆగ్రహం... కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్‌కు కొంత స్పేస్ దొరికింది. బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. ఇక్కడి లీడర్లు ఏమీ చేయకున్నా కాలం కలిసివచ్చి కాంగ్రెస్ కాస్తోకూస్తో బలం పుంజుకుందని ఆ పార్టీ శ్రేణులు సంబురపడేలోపే.. రేవంత్‌రెడ్డి మొత్తం గాలి తీసేశాడు. రైతుల ఇష్యూపై ఆతితూచి మాట్లాడాల్సింది పోయి తన వాచలత్వం చూపించి కూర్చున్న కొమ్మను నరుక్కున్నాడు. రైతుకు ఉచిత కరెంటు అవసరమే లేదన్నట్టుగా మాట్లాడాడు.
మూడు గంటలు సరిపోతుంది.. అని పెద్ద లెక్కలు తీశాడు. ఇరవై నాలుగ్గంటలు ఎందుకు..? అన్నాడు. ఇదిప్పుడు రైతులకు తీవ్రంగా ఆగ్రహం తెప్పించే ఇష్యూ అయి కూర్చుంది. దీంతో కాంగ్రెస్ పెద్దలు తల పట్టుకున్నారు. ఆత్మసంరక్షణలో పడ్డారు పార్టీ శ్రేణులు. సమర్థించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకొందరు రేవంత్ ఎవరు చెప్పడానికని షరా మామూలుగా తమ విభేదాలకు మరింత ఆజ్యం పోసుకున్నారు. ఈ క్రమంలోనే బీఆరెస్ దీన్ని సీరియస్‌గా తీసుకున్నది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ వ్యాఖ్యలపై మూడు రోజులు నిరసన తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం నుంచే నిరసనలు మొదలయ్యాయి. రేవంత్ దిష్టిబొమ్మల దహనాలు షురూ చేశారు. బుధ, గురువారాల్లో కూడా ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మరోవైపు మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ లు రేవంత్ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పుడిప్పుడే పుంజుకుంటుందని భావిస్తున్న పార్టీ శ్రేణులకు ఈ పరిణామాలు మింగుడుపడటం లేదు.



## లింగాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**పెన్ పహాడ్ విశాలభారతి:** మండల పరిధిలోని లింగాల గ్రామంలో కేస్ రెడ్డి కోటిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్ పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లపు శ్రీను, రణపంగా సైదులు, గుండు మనీ సందీప్, మామిడి నవీన్,మామిడి సందీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## మనాలి వరదలో చిక్కుకున్న ఓయూ మెడికల్ విద్యార్థులు

- క్షేమంగా ఉన్నట్లు తెలిపిన అక్కడి అధికారులు

**నేషనల్ బ్యూరో విశాల భారతి:** విహార యాత్రకు వెళ్లి హిమచల్ వరదల్లో చిక్కుకున్న ఉస్మానియ మెడికల్ విద్యార్థులు క్షేమంగా ఉన్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. ఈ మేరకు మనాలిలో అందరూ క్షేమంగా ఉన్నట్లు ఫోన్ ద్వారా మంత్రికి సమాచారం ఇచ్చారు. మంత్రి ప్రత్యేక చొరవతో విద్యార్థుల ఆచూకీ తెలుసుకున్న అధికారులు వారిని హైదరాబాద్ తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఇటీవల ఉస్మానియాలో పీజీ జనరల్ మెడిసిన్ పూర్తి చేసిన మెడికోలు.. డిగ్రీ పట్టా అందుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో స్నేహితులందరూ సరదాగా గడపాలని గత నెల 28న సిమ్లా, మనాలి ట్రిప్ వెళ్లినట్టు సమాచారం. ఉస్మానియాలో పీజీ చేసిన డాక్టర్ రోహిత్, డాక్టర్ కమల్, డాక్టర్ శ్రీనివాస్‌లు మరో ఇద్దరు స్నేహితులు నిశాంత్, గోపితో కలిసి పర్యటనకు వెళ్లారు. ఈ నెల 10న వారు నగరానికి తిరిగిరావాల్సిన ఉంది. అయితే 8వ తేదీన మనాలిలో ఉన్నామని.. వరద ఉద్ధృతి ఎక్కువగా ఉందని స్నేహితులకు సమాచారం ఇచ్చారు. తాము బసచేస్తున్న హోటల్ చుట్టుపక్కల ఇళ్లు కూలిపోతున్నాయని.. సురక్షిత ప్రాంతానికి వెళ్తున్నట్లు స్నేహితులకు ఫోన్‌లో వివరించారు. ఆ తరువాత ఐదుగురి విద్యార్థుల ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆచూకీ తెలియకపోవడంతో ఆందోళన చెందిన మిత్రులు.. ఢిల్లీ రెసిడెంట్ కార్యాలయాన్ని సంప్రదించారు. దీనిపై సమాచారం తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు.. వారి ఆచూకీ కోసం అక్కడి అధికారులకు ఆదేశించారు. వారిని సురక్షితంగా తీసుకురావాలని అధికారులను కోరారు. దీంతో అధికారులు అక్కడి అధికారులను సంప్రదించి డాక్టర్ల ఆచూకీ కనుగొన్నారు.






## గోదావరి వరదలు 2023 ముందస్తు చర్యలు తీసుకోవాలి.

- భద్రాచలం కరకట్టను లీకులు కాకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- యుద్ధ ప్రాతిపదికన వరదలకు సంబంధించిన ఏర్పాటు చేయాలి.
- వరదల తీవ్రతను బట్టి ముందుగానే ప్రజలను అప్రమత్తం చేయాలి.
- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్... అనుదీప్.

**భద్రాచలం -విశాలభారతి:**

గోదావరి వరదలు 2023 ముందస్తు చర్యలు పై జిల్లా అధికారుల సమీక్ష సమావేశం గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఉన్నత అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరైనారు వరదలసమయంలో తీసుకునే చర్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ సూచించారు గతేడాది వచ్చిన ముంపునుదృష్టిలో ఉంచుకొని భద్రాచలం పట్నంలో అశోక్ నగర్ కొత్త కాలనీ అయ్యప్ప కాలనీ. మనుబోతుల చెరువు సుభాష్ నగర్ కాలనీ పలు కాలనీలోకి వరద నీరు రాకుండా మోటర్లు ఏర్పాటు చేయాలని బోట్లు అందుబాటులో ఉంచాలని కరకట్ట లీకులను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వరద బాధితుల కోసం అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసే ప్రక్రియలో అధికారులు తగు సూచనలు జాగ్రత్తలు పాటించి అన్ని విధాలుగా వరద బాధితుల సహాయం పట్ల శ్రద్ధ చూపాలని ముంపు బాధితులకు ఆశ్రయం కల్పించే సౌకర్యాలపట్లముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి నష్టం జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ శక్తి వంచన మేరకు కష్టపడాలని యుద్ధ ప్రాతిపదికన వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో పోలీస్ ఫైర్ ,హెల్త్ ,రెవెన్యూ ,వెటర్నరీ, ఆర్టిసి ,పంచాయతీరాజ్, రవాణా శాఖ సంబంధిత శాఖలవారు పాల్గొన్నారు.



## కార్మికుల సమ్మెకు యూత్ సంఘీభావం.

**అడవిదేవులపల్లి విశాలభారతి:** అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. యూత్ సభ్యుడు నాగేంద్ర మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని MPDO కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శివాజి, అనిల్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ రద్దుకు కుట్ర

రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ గంగుల



**కరీంనగర్,విశాలభారతి:** ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీది అని బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా నేడు తెలంగాణ చౌక్ లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరి తీయడం జరిగింది. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుందని విమర్శించారు. దీన్ని తెలంగాణ రైతాంగం తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# రాజయ్య, కడియం దొందు దొందే

**జనసేన నియోజకవర్గ ఇంచార్జి గాదె పృథ్వి**



**స్టేషన్ ఘనపూర్ విశాల భారతి:** నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సి కడియం శ్రీహరి భ్రష్టుపట్టిస్తున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గాదె పృథ్వి ఏద్దేవా చేసారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇద్దరు టామ్ అండ్ జెర్రీ ఆట ఆడుతూ నియోజకవర్గ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఒకరిపై ఒకరు పరిస్పర ఆరోపణలు చేస్తూ రాజకీయంగా విలువలు తీస్కుంటున్నారన్నారు.ఇద్దరు సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్నప్పటికి ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యనించారు. ఇరువురు యువతను పెడుతోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరు ఉపముఖ్య మంతిగా పనిచేసి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదన్నారు. కనీసం నియోజకవర్గ కనీస వసతులు కల్పనలో విఫలమయ్యారని ఆరోపించారు .మంత్రులుగా చలామణి అయ్యారేమో కానీ యువతకు ఉపాధి కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. విద్యార్థులు ఎన్నో పోరాటాలు చేసిన కనీసం డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయలేదని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో ఫైర్ స్టేషన్ కావాలని ప్రజలు కోరిన పట్టించుకోరని ఏద్దేవ చేసారు. నియోజకవర్గంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి చేసారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఎన్ని దళిత కుటుంబాలను ఆదుకున్నారని ప్రజలు చెప్పాలన్నారు. రెండు దశబ్దాలు రాజకీయం చేసి ఇద్దరు కలిసి నియోజకవర్గంలో కనీసం లేదర్ పార్క్ ఏర్పాటు చేయలేదని గుర్తుచేసారు. పదవులు అనుభవిస్తూ నియోజకవర్గ అభివృద్ధి మరిచారని తెలిపారు. సీటు కోసం కొట్లాడటం కాదని అభివృద్ధి కోసం కొట్లాడాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావడం కోసం అధికారంలో ఉన్న ఇరువురు పోటీపడాలని కోరారు.






# కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య ,వైద్యంను అందించాలి

- **గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి**
- **బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్**

**గరిడేపల్లివిశాలభారతి:** గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని బీఎస్పీ సూర్యాపేట జిల్లా ఇంఛార్జి రాపోలు నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం ,ఉద్యోగ మద్దతుగా చేపట్టిన ఆరవ రోజు నిరవదిక సమ్మెకు సంఘీభావంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు ఉదయం తెల్లారక ముందు నుండి సాయంత్రం వరకు గ్రామ వీధులను శుభ్రపరుస్తున్నారని,వీధుల్లో మురికిని సైతం లెక్క చేయకుండా శుభ్ర పరుస్తూ పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనం పెంచక పోవడం వల్ల కుటుంబ పోషణ బారమౌతుందని అన్నారు. వారు ఏదైనా అనారోగ్యానికి గురైతే ఇక చావే మార్గమనే బ్రతుకుల్లో జీవిస్తున్నారని ఆరోపించారు.గ్రామ పంచాయితీ ప్రతి కార్మికుడి 60,000 కనీస వేతనం కల్పిస్తూ వారికి 10,0000 ఆరోగ్య భీమా కల్పించాలని అన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్థాయి లో విద్యను ప్రభుత్వ మే అందించాలని లేని యెడల పంచాయతీ కార్మికుల తరవున బీఎస్పీ ఆధ్వర్యంలో బారి ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, అధ్యక్షులు కొండ సైదులు, ప్రధాన కార్యదర్శి రమేశ్ మహేష్ శ్రీను గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులవృత్తులకు నిధులు విడుదల చారిత్రాత్మకం

**ఎంబీసీ జాతీయ కన్వీనర్ కోడూరు సత్యనారాయణ..**



**ముషీరాబాద్, విశాల భారతి:** రాష్ట్రంలోని పల్లె పట్టణ గ్రామ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాలతో 400 కోట్ల రూపాయలు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ విడుదల చేయడం చారిత్రకమైనదని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కోడూరు సత్యనారాయణ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా 100% సబ్సిడీతో బిసి కులవృత్తులకు ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. ఇంత పెద్ద నిర్ణయం తీసుకొని నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్ కి రుణపడి ఉంటామని మంగళవారం విడుదల వేసిన పత్రిక ప్రకటనలో సత్యనారాయణ తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

**టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**శాలిగౌరారంవిశాల భారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కార్మికులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. కార్మికుల ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకాల సతీష్, కట్లకుంట్ల రమేష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీత్లా భవాని వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లివిశాలభారతి:** పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ పరిధిలో జరిగిన శ్రీ శీతల భవాని బంజారా దైవ స్వరూపిణి పండుగ ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ రాజు తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మహిళలు యువత తదితరులు హాజరయ్యారు.



# గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

**జఫర్ గడ్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘుల జేఏసీ నిరవాధిక సమ్మెలో భాగంగా 6వ రోజు జఫర్ గడ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది పర్మినెంట్ చేయాలి. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలి.జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి. పాత కేటగిరి అన్నిటిని యధావిధిగా కొన సాగించాలి.పిఆర్సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ.19 వేల వేతనాలు చెల్లించాలి.జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 సహాయ కార్యదర్శులుగా నియమించాలని.ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలి. పిఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్యారంటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓరుగంటి రాజు, ఉపాధ్యక్షులు యధనల క్రాంతి కుమార్,కార్యదర్శి వివేక్ సింగ్,అశోక్, శ్రీకాంత్, మధు,ఓంకార్, రబ్బానీ, సారంగం, సులోచన, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని పూజించే పండుగ సీత్ల పండుగ

**వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ మునిసిపల్ చైర్ పర్సన్**

**కోదాడవిశాలభారతి:** కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్ లో జరిగిన గిరిజన లంబాడీల ఆరాధ్య దైవం శీతల భవాని అమ్మవార్ల సీత్ల పండుగకు ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రాముఖ్యత ఇచ్చిన పండుగ సీతాల భవాని పండుగ అని, అందరూ ఈ పండుగను అంగ రంగ వైభవంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి భక్తిశ్రద్ధలతో శీతల భవాని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కైలా స్వామి నాయక్, భూక్యా కొట్యా నాయక్, భూక్యా బాబురావు, భూక్య చంద్రశేఖర్, బర్మావత్, రాజు నాయక్, మాలోతు కవిత, బర్మావత్ సోనియా, గుగులోతు హాతీరం పాల్గొన్నారు.






# కనీస వేతనం అమలయ్యే వరకు పోరాటం ఆగదు

**కోదాడ విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం 25 వేల రూపాయలు ఇచ్చేంతవరకు ఈ పోరాటం ఆగదని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణంలో మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న టోకెన్ సమ్మె లో భాగంగా రెండవ రోజున సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి అనంతరం రంగా థియేటర్ చౌరస్తా దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని రెండు రోజులుగా టోకెన్ సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ పోరాటం ఆగదని వారన్నారు. కనీస వేతన 25 వేల రూపాయలు ఇవ్వాలని గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలనీ కాటన్ డ్రెస్సులు గుర్తింపు కార్డులు వంట షెడ్లు నిర్మించాలని 20 సంవత్సరాల గడుస్తున్నా నేటికీ ఒక్క హామీని అమలు చేయకపోవడం చాలా దారుణం అని వారన్నారు. సుప్రీంకోర్టు 2018లో కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్మానం చేసిన నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆ తీర్మానాన్ని అమలు చేయకపోవడం చాలా తీవ్రమైన చర్యని అది అమలు చేసుకునే అంతవరకు సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారన్నారు. సమస్యల పరిష్కారం కోసం రేపు సూర్యాపేటలో జరుగు డీఈఓ కార్యాలయం ముట్టడికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు హాజరై ధర్నాని విజయవంతం చేయగలరని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు దాసరి శ్రీనివాస్, తిరుపతమ్మ, అన్నపూర్ణమ్మ, కుసుమ కుమారి, రోజా, వీరభద్ర, షేక్ కైరునిస, సైదమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**గరిడేపల్లి విశాలభారతి:** ఓపెన్ స్కూల్ అడ్మిషన్ లు ప్రారంభం అయినాయని గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు , కో ఆర్డినేటర్ పి.సత్యనారాయణ రెడ్డి అన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కనీస అర్హత ఉన్నవారు పదవ తరగతి ( టెన్త్ ) పాసైనవారు ఓపెన్ ఇంటర్ ఒకే ఏడాదిలో పూర్తిచేసే అవకాశం కల్పిస్తుందని అన్నారు .ఓపెన్ స్కూల్ అర్హత అవకాశం ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను కోరారు. వివరాలకు 9440524718, 6304949238 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు

# గ్రామాలను నీట్ గా ఉంచుకోవాలి..

**నర్సింహులపేటవిశాలభారతి:** స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా గ్రామాలను నీట్ గా ఉంచుకోవాలని పీఆర్ అండ్ ఆర్డీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగభూషణం అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంను స్వచ్ఛ సర్వేక్షన్ ప్రోగ్రాంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో తిరిగి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గతంలో లాగా విషజ్వరాలు లేవని కేరళ లాంటి ఎంతో ఎడ్యుకేట్ అయిన రాష్ట్రానికి రాని అవార్డులు మన రాష్ట్రానికి భారీగా వచ్చాయని చెప్పారు.స్టీల్ గ్లాసులు కొనుగోలు చేసి ప్లాస్టిక్ బ్యాన్ చేయాలని సూచించారు. రానున్న కొద్దీ రోజుల్లో రాష్ట్రానికి



సెంట్రల్ టీమ్ వస్తుందని గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసి ప్రెసిడెంట్ అవార్డుకు ఎంపిక కావాలని సర్పంచ్ కు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడపట్ల నర్సయ్య, డీపీవో నర్మదా,ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్లు రవికుమార్,శ్రవణ్,ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి,ఎంపీవో సోంలాల్ ,సాయిరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక అభివృద్ధి



**రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి**

**విశాల భారతి బ్యూరో :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్ కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు. టెక్నోడోం, (టీవీ యూనిట్) వర్చువల్ ఇమేజ్ సంస్థలకు శంకుస్థాపన, టెక్నోడోం (వాషింగ్ మెషీన్ యూనిట్), ఛానల్ ప్లే సంస్థలతో ఎంఓయూలు, కొప్పర్తిలో అల్ డిక్సన్ నూతన యూనిట్ ప్రారంభం వంటివి రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి పరుగులు తీస్తోందనడానికి సాక్ష్యాలని ఆయన అన్నారు.

**సీఎం అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం జరిగిందని అన్నారు. జీఐఎస్ (గ్లోబల్ ఇన్వెస్టర్స్ స్మిమ్మిట్) లో చేసుకున్న ఎంఓయూల గ్రౌండింగ్ దిశగా చర్చ జరిగిందని, ఇప్పటికే 59 భారీ ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, రూ.3,39,959 కోట్లు పెట్టుబడులు వాస్తవరూపంలోకి వచ్చాయని అన్నారు. అదే విధంగా మరిన్ని ప్రాజక్టులకు గ్రీన్ సిగ్నల్ లభించిందని అన్నారు.

**ఓబెరాయ్ హోటల్ల శంకుస్థాపనతో టూరిజం అభివృద్ధి**

7 స్టార్ రేటింగ్ గల ప్రఖ్యాత ఒబెరాయ్ గ్రూప్ హోటల్లు విశాఖపట్నం, తిరుపతి, గండికోటలో నిర్మాణం కానుండడంతో రాష్ట్రంలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిచే శంకుస్థాపన జరిపించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వేల సంఖ్యలోని స్థానికులకు ఉద్యోగాలు లభించడంతో పాటు టూరిజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

**వరదల్లో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

ఉత్తర భారతదేశంలో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడ్డ వరదలకు 61 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానని విజయసాయి రెడ్డి అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మొత్తం 39 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. ఇటువంటి ప్రకృతి వైపరీత్యాల ఏర్పడటానికి ప్రధాన కారణాలను అన్వేషించి వాటికి పరిష్కార మార్గాలు వెతకాలని విజయసాయిరెడ్డి అన్నారు.

# కమలానగర్‌లో రోడ్డు కబ్జా



- ప్రహరీ గోడను కూల్చి ఆధీనంలోకి తీసుకున్న మున్సిపల్ అధికారులు.
- కబ్జాలను ఉపేక్షించేది లేదు డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్.



**మేడిపల్లి విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ పరిధిలోని కమలా నగర్ సర్వే నంబర్ 40లో రోడ్డును కబ్జా చేసి దాని చుట్టు ప్రహరీగోడను నిర్మించి ఆక్రమణ కు పాల్పడుతున్నారు. దీనిపై కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో డిప్యూటీ మేయర్ సంబంధిత అధికారులను నిలదీయడంతో మంగళవారం మున్సిపల్ అధికారులు ప్రహరీగోడను కూల్చివేశారు.

**పీర్జాదిగూడ కార్పొరేషన్ లో కబ్జాలను ఉపేక్షించే దిలేదు : డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్**

కార్పొరేషన్ పరిధిలో పార్కు స్థలాలు,రోడ్లు చెరువులు కబ్జా అవుతున్నాయని మా దృష్టికి ఈ మధ్యలోనే వచ్చిందని అలాంటి వాటిలో ఎవరు ఉన్నా ఉపేక్షించేదిలేదని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ హెచ్చరించారు.పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజల సహకారాలు పాలకవర్గం కృషితో,మంత్రి మల్లా రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే అగ్రగామిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఇలాంటి కొందరి కబ్జాదారుల వలన కార్పొరేషన్ కు చెడ్డపేరు వస్తుందని ఇది మంచిది కాదని వాపోయారు.

**హర్షం వ్యక్తంచేసిన కాలనీవాసులు**

కాలనీ ప్రజల అవసరాల కోసం వదిలిన స్థలాలను కొంతమంది కన్నుపడి కబ్జాలకు పాల్పడుతున్నారని దీని వలన రాబోవు తరాలకు కాలి స్థలం కనపడకుండ పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇట్టి స్థలం చుట్టు నిర్మించిన ప్రహరీగోడను కూల్చి రక్షించిన మున్సిపల్ అధికారులకు,డిప్యూటీ మేయర్ కు కాలనీప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



## గిరిజనుల ఆరాధ్య పండుగ సీత్ల భవాని పండుగ

**జడ్పిటిసి భూక్య సంగీత**

**నర్సింహులపేటవిశాలభారతి:** గిరిజనుల ఆరాధ్య పండుగ సీత్ల భవాని పండుగను గిరిజనులు ప్రత్యేకంగా జరుపుకుంటారని నర్సింహులపేట జడ్పీటిసి సభ్యురాలు భూక్య సంగీత అన్నారు.మంగళవారం మండలంలోని పడమటిగూడెం శివారు గ్యామా తండాలో సీత్ల భవాని పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతలు భవానీ మాతకు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీత్ల భవాని పండుగను భక్తిశ్రద్ధలతో గిరిజనులు జరుపుకుంటారని పశు పక్షాదులు ఆరోగ్యంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని భవానీ మాతను పూజిస్తామని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో మహిళలు,యువతులు తదితరులు ఉన్నారు.



## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**బాల్కొండవిశాలభారతి:** రైతులకు ఉచిత విద్యుత్తు అవసరం లేదు మూడు గంటలు ఇస్తే చాలు అన్నా రేవంత్ రెడ్డి మాటలను నిరసిస్తూ బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల కేంద్రంలోని బస్టాండ్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య మాట్లాడుతూ ఒకపక్క బిజెపి వస్తే మోటార్లకు మీటర్లు పెడతాం అంటారు. కాంగ్రెస్ వారేమో ఉచిత కరెంటు ఎందుకు,రైతు బీమా,రైతు బంధు,కేసీఆర్ కిట్ ఎందుకు అని చెబుతున్నారు.పొరపాటున దేశంలో గాని రాష్ట్రంలో గాని కాంగ్రెస్,బిజెపి వస్తే దేశ ప్రజలను రాష్ట్ర ప్రజలను మోసం చేస్తారని అన్నారు. ఈ రెండు పార్టీలు వస్తే ఈ పథకాలన్నీ తీసివేస్తారని తెలిపారు.తగిన సమయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



## రుచికరమైన ఆహారాన్ని అందించాలి

- జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి.

తార్నాక,విశాల భారతి: భోజన ప్రియులకు రుచికరమైన ఆహారాన్ని హోటల్ యాజమాన్యాలు అందించాలని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తార్నాక డివిజన్లోని శాంతినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ మూసా అరేబియన్ మండి అండ్ రెస్టారెంట్ ను బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఇలాంటి రెస్టారెంట్ ప్రారంభించడం ప్రజలకు భోజన ప్రియులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ మధ్యకాలంలో యువత మండి బిర్యానీకి మక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు అన్వర్, అక్రమ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సునీల్ ముదిరాజ్, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## కొత్త పెన్షన్ కాకుండా పాత పెన్షన్ అమలు చేయాలి

**గరిడేపల్లి విశాలభారతి:** గరిడేపల్లి లో మంగళవారం పాత పెన్షన్ ధ్యేయంగా నూతన పెన్షన్ సిపిఎస్ ను రద్దు చేయాలని టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరావు చేపట్టిన సంకల్ప రథయాత్ర ఈ నెల 18న సూర్యాపేట జిల్లా కోదాడలో జరగబోయే సమావేశాల గోడ పత్రికలను గరిడేపల్లి మండల తహసిల్దార్ జె కార్తీక్ చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం గురించి టిఎస్ సిపిఎస్ఇయు రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న నూతన పెన్షన్( సిపిఎస్ )విధానం ను రద్దు చేసి పాత పెన్షన్( ఓ పి ఎస్ )విధానం ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి అంజయ్య, గరిడేపల్లి అధ్యక్షులు పి ఎల్లయ్య, కృష్ణారెడ్డి ,సైదిరెడ్డి,ప్రభాకర్, భిక్షం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## బొల్లారం సిఐని సన్మానించిన కొలన్ బాల్ రెడ్డి బృందం

**బొల్లారం మున్సిపాలిటీ విశాల భారతి.:** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొల్లారం సిఐ నయీముద్దీన్ ను మంగళవారం నాడు జిన్నారం మాజీ జడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సిఐ తో మాట్లాడుతూ ఎక్కువ శాతం వలసల నుండి జీవనోపాధి కొరకు వచ్చినవారైనని ప్రతి ఒక్కరిని దృష్టిలో ఉంచుకొని మీయొక్క సహాయ సహకారాలు అందజేయాలని సిఐని ఆయన కోరారు. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సిఐ కి బాల్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వేణు పాల్ రెడ్డి, బీరప్ప, ప్రభు కుమార్, సతీష్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పుండరీకం, రత్నం, బషీర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్సీ పల్లా జన్మదిన వేడుకలు

**జఫర్ గడ్ విశాలభారతి:** జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య ఆదేశానుసారం రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ గుజ్జరి రాజు,ఎంపీపీ రడపాక సుదర్శన్,జడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి, నియోజకవర్గ పిఆర్వో పసునూరి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు పెండ్లి స్వామి,స్థానిక ఎంపీటీసీలు జ్యోతి రజితయాకయ్య, ఇల్లందుల స్రవంతిమొగిలి,స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెంతల రాజ్ కుమార్, తాటికాయల వరుణ్,స్థానిక రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ సోమశేఖర్, పిఏసీఎస్ డైరెక్టర్ గడ్డం రాజు వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్లు, గ్రామశాఖ అధ్యక్షులు,ఉప సర్పంచులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ అలీ జంగ్ సేవలు చిరస్మరణీయం

**హైదరాబాద్,విశాలభారతి:** నవాబ్ అలీ నవాజ్ జంగ్ చేసిన సేవలు చిరస్మరణీయం అని పలువురు వక్తలు అన్నారు. నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ 146వ జయంతి, 10 వ ఇంజినీర్స్ డే సందర్భంగా జలసౌధలో ఆయన విగ్రహానికి జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్,సీఎం ఓఎస్డీ శ్రీధర్ రావు దేశ్ పాండే, రిటైర్డ్ ఇంజినీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల ఇంజినీర్స్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవాజ్ జంగ్ జన్మదినాన్ని తెలంగాణ ఇంజినీర్స్ డే జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నవాబ్ అలీ నవాజ్ జంగ్ నాడు నిర్మించిన నిజాం సాగర్ ను నేడు అపర భగీరథుడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్మించిన కాళేశ్వరం జలాలతో నింపాము. కర్ణాటక, మహారాష్ట్రలో వర్షాలు లేకున్నా ఇవాళ నిజాం సాగర్ సజీవంగా ఉంది. అంటే కాళేశ్వరం ప్రాజెక్టు తోనేసాధ్యం అయిందన్నారు. నీళ్ల కోసం, నిధుల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం స్వచ్ఛందంగా ఇంజినీర్లు పని చేస్తున్నారు. వారి కోసం నవాబ్ అలీ జంగ్ జయంతి సందర్భంగా ప్రతి ఏటా ఒకరికి అవార్డులు ఇవ్వాలని ప్రతిపాదన చేశారు. అందులో భాగంగా వి.ప్రకాష్ లక్ష రూపాయల చెక్ అందజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



**బాల్కొండవిశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎల్.రఘురాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి ఎల్. రఘురాజు మాట్లాడుతూ కళాశాల యొక్క ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లను కళాశాల ప్రిన్సిపాల్ అబ్బ చిరంజీవిని అడిగి తెలుసుకున్నాని అన్నారు.గత సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ని, అధ్యాపకులను ఆయన అభినందించారు. కళాశాల పనిచేసే విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు.కళాశాల యొక్క అడ్మిషన్లను పెంచాలని సూచించారు. తరగతి గదులను తనిఖీ చేస్తు,కళాశాల బోధన తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధ్యాపకులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్బ చిరంజీవి,అధ్యాపకులు వి.కృష్ణదాసు తదితరులు పాల్గొన్నారు.



## అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**అనంతగిరి విశాలభారతి:** తెలంగాణ జనసేన పార్టీ సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై వ్యక్తిగత జీవితం పైన అనుచిత వాక్యాలు చేస్తున్న కొందరు నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ మండలం జనసేన పార్టీ సభ్యుల ఆధ్వర్యంలో సంబంధిత నాయకుల చేత స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం దరఖాస్తు రూపంలో ఫిర్యాదు చేయడం జరిగింది ఇవ్వడం జరిగినది . రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజల అభివృద్ధికై పాటుపడుతున్న తమ పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వ్యక్తిగత జీవితంపై విమర్శలు చేయడం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. పార్టీల నిబద్ధతకు విరుద్ధంగా తమ నాయకుడు జీవితంపై వ్యక్తిగత దూషణ చేసి తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా నాయకులు ప్రవర్తించిన తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేసి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రెండు రాష్ట్రాల్లో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట నవీన్ , దారెల్లి నాగరాజు , కొప్పుల నవీన్ ,ఎంత్రతి గోపి, మస్తాన్, రహీం ,మాధవ్ ,తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## శ్రీరామ సాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో నవాబలి జంగ్ జయంతి వేడుకలు

**బాల్కొండవిశాలభారతి:**బాల్కొండ నియోజకవర్గం మెండోర మండలం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద తెలంగాణ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా నవాబ్ అలీ జంగ్ బహదూర్ 146 జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఏఈఈ అఖ్తర్ ఉద్దీన్ మాట్లాడుతూ నవాబ్ అలీ జంగ్ బహదూర్ హైదరాబాద్ రాష్ట్రనికి ఛీఫ్ ఇంజనీర్ గా ఉండి నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన సేవలను కొనియాడారు.తన సిద్ధాంతాలు ప్రతి ఒక్క ఉద్యోగస్తులు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లాల్ సింగ్ డీఎస్ఇ ,డీఈఈలు శంకర్,గంగభూషణ్, రఘుపతి, గణేష్,ఏఈఈలు అక్తరుద్దిన్,శ్రీనయన,వంశీ, మాణిక్యం,సారిక, రాము,సర్కిల్,డివిజన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ఉచిత విద్యుత్ వద్దన్న కాంగ్రెస్ పార్టీనీ తరిమికొట్టాలి
- గత పాలకులు గిరిజనుల అభివృద్ధి ని మరిచారు.
- పోడు భూముల పట్టాలని అందజేసిన ఎమ్మెల్యే నోముల భగత్




**హాలియావిశాలభారతి:** గిరిజనుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్ లో 2వేల ఎకరాలకు 1026 గిరిజన రైతులకు పోడు భూమి పట్టాలను ఎమ్మెల్యే భగత్ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్, ఆర్డీవో చెన్నయ్య, అటవీ రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ముందుగా హాలియా ప్రధాన సెంటర్ నుంచి లక్ష్మీ నరసింహ గార్డెన్ వరకు గిరిజన రైతుల భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన పక్షపాతి అని గత కాంగ్రెస్ పాలకులు గిరిజనులని ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడుకున్నారు తప్ప గిరిజనుల అభ్యున్నతికి పాటుపడిన దాఖలాలు లేవన్నారు.గిరిజన అభివృద్ధికి పాడుపడింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని గిరిజన అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ 6శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచడంతోపాటు గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. అనేక ఏళ్లుగా అడవిని నమ్ముకుని అటవీ భూములను సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు పోడు భూమి పట్టాలిచ్చిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అనిరాష్ట్రంలో 66 లక్షల 64 అటవీ భూమి ఉంటే అందులో 719,000 ఎకరాల అటవీ భూమిని గిరిజలకు పంచామని అధికారం పోయేసరికి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు గిరిజనులు గుర్తొచ్చారు. 7సార్లు ఎమ్మెల్యేగా 16 సంవత్సరాలు మంత్రిగా ఉన్న జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గిరిజనులు చేసింది ఏమీలేదు గిరిజన చైతన్య యాత్ర పేరుతో జానా తనయుడు పాదయాత్ర చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ దండగన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని రైతులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఉచిత విద్యుత్ పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర,వాడ వాడ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగిపెద్దులు, జెడ్పీటిసి అబ్బిడి కృష్ణా రెడ్డి,పిడి రాజ్ కుమార్,జిల్లా డిసిసిబి డైరెక్టర్ విరిగినెని అంజయ్య, మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య , ఎంపీపీ బోల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్ లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు గుంటక వెంకట్ రెడ్డి,జయరాం నాయక్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి,బాబురావు నాయక్, మండలపార్టీ అధ్యక్షులు జాటవత్ రవినాయక్, అధికారులు, కార్యకర్తలు, రైతులు,గిరిజన ప్రజలు , తదితులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి**

**మోతె, విశాల భారతి:**న్యాయమైన సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని. కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోతె మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మెలో భాగంగా 6వ రోజు దీక్ష నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుంది తప్ప వారికి పెరిగిన ధరలు అనుగుణంగా వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర , తుమ్మ కొమ్ము అక్కులు మాజీ జడ్పిటిసి మాత్ర నాయక్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి శేఖర్ ఉప్పుల మధుసూదన్ కాంగ్రెస్ మండల నాయకులు సామ వెంకట్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు తండు సంజీవ్ లక్ష్మీనారాయణ, ఎన్ ఎస్ యు ఐ గుండాల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వందేళ్ల కల సాకారమైన వేళ
- సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది
- పేదలకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భగత్ కుమార్

**హాలియా విశాలభారతి:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. హాలియాలో నలుగురి పేరు మీద ఉన్న ఇనాం భూములను 72 మంది పేదలకు పట్టాలను ఎమ్మెల్యే భగత్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, ఆర్డీఓ చెన్నయ్య లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వందేళ్ల కల సహకారం అయిందని పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలుఅందుతున్నాయని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బందు పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాంతం వెనుకబడిపోయిందని బీఆర్ఎస్ పార్టీ తోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి చెందిందన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడంతో పాటు గిరిజనుల రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతం పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని తిరుమలగిరి ప్రాంతాన్ని మండల కేంద్రంగా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అని అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్చైర్మన్ ఇరిగి పెద్దులు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, ఎంఆర్ఓ పాండు నాయక్ మరియు బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## హరితహారం తెలంగాణకే ఆదర్శం..

- ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్

**మఠంపల్లి విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మఠంపల్లి ఎం పి పి మూడవత్ పార్వతి కొండా నాయక్ అన్నారు.తొమ్మిదో విడత హరితహారం మంగళవారం మఠంపల్లి మండలంలో ఎంపీపీ మూడవత్ పార్వతీ కొండా నాయక్ ముఖ్య అతిథిగా హాజరైన బక్కమంతుల గూడెం, చౌటపల్లి,మఠంపల్లి ,పెదవీడు గ్రామపంచాయతీలలో హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మూడవత్ పార్వతి కొండా నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. భావితరాలకు మంచి వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు .ముఖ్యంగా మొక్కల సంరక్షణ బాధ్యతను గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తీసుకోవాలని కోరారు.చిన్న మొక్కను మనం బ్రతికి స్తే, అవి పెద్ద చెట్లై మనల్ని బ్రతికిస్తాయి. మొక్కలు పెంచడం ద్వారా పచ్చదనం పెరుగుతుందని మంచి హర్లదకర మైన వాతావరణ కలుగుతుంది.మొక్కలు పెంచడం ద్వారా సకాలనికివర్షాలు కురుస్తాయని, తద్వారాపంటలు బాగా పండుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకి రాములు, ఎంపీ ఓ ఆంజనేయులు, ఏపీవో ఉమా, బక్కమంతుల గూడెం సర్పంచ్ బేత విజయకుమారి, పెదవీడు యం పి టి సి కుందురు వెంకటరెడ్డి, పెదవీడు సర్పంచ్ బీబీ కుతుబ్, టెక్నికల్ అసిస్టెంట్ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, మేట్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- రైతుల పంటలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి.
- డీలర్లు పి ఓ ఎస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలి
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

**సూర్యాపేటవిశాలభారతి:** ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. మంగళవారం సూర్యాపేట మండలంలోని పాత మార్కెట్ యార్డ్ లో ఉన్న ఉప్పల రామ్మూర్తి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ జనరల్ మర్చంట్ ఎరువుల దుకాణం నుకలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వానాకాలం 2023 సీజన్ గాను సూర్యాపేట జిల్లాలోని రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయుట కొరకు దుకాణ దారుల వద్ద గల యూరియా డిఏపి కాంప్లెక్స్ ఎరువుల లభ్యత,స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేయడం జరిగింది ఈపాస్ మిషన్ నందు గల స్టాకును పరిశీలించారు.జిల్లాలో వానాకాలం 20 23 పంటలకు సరిపడా ఎరువుల అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారి రామారావు కలెక్టర్ సూచించారు ఎరువుల దుకాణాలలో పిఎసిఎస్ లలో ఎరువుల లభ్యత మార్క్ఫెడ్ గోడౌన్లలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించిన ఎరువుల గురించి కలెక్టర్ వ్యవసాయ అధికారి రామారావును అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తమ ఆధార్ కార్డును పిఓఎస్ మిషన్లో నమోదు చేసుకుని ఎరువులు కొనుగోలు చేయాల్సిందిగా కలెక్టర్ సూచించారు. డీలర్లు అందరూ పిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించవలసిందిగా కలెక్టర్ తెలియ చేశారు. అలాగే ఎరువుల షాపులో ఉన్న భౌతిక నిలువలను పిఓఎస్ మిషన్ నందు నిలువలకు వ్యత్యాసం లేకుండా చూడాల్సిందిగా కలెక్టర్ డీలర్లకు ఆదేశించారు.ఏ షాపులోలైనా తేడా ఉన్న యెడల చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంతమని కలెక్టర్ తెలిపారు. వానాకాలం 2023 సీజన్ కు గాను జూలై మాసం వరకు 26,922 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ,ఇప్పటివరకు 31,323 మెట్రిక్ టన్నులు సరఫరా అవ్వగా అందులో 2,796 మెట్రిక్ టన్నులు రైతులకు పంపిణీ చేయగా ప్రస్తుతం 28,527 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. వానాకాలం సీజన్ కు కావలసిన సరిపడా ఎరువులు విడతల వారీగా సి అండ్ డి ఏ ప్లాన్ ద్వారా జిల్లాకు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నట్లుగా కలెక్టర్ తెలిపారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చిట్యాలవిశాలభారతి:**చిట్యాల మండలంలో గత 6రోజుల నుంచి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మద్దతు సిపిఎం పార్టీ తరపున తెలియజేయడం జరిగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య. సిపిఎం మండల కార్యదర్శి ఆరూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం చెల్లించకపోవడం దురదృష్ట కరమని సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికుల్ని పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం వ్యట్టిచాకిరి చేపిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన ఉద్యోగాలు మనకే అని కనీస వేతనాలు అమలు చేస్తామని తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ కార్మికులతో ఉద్యమాల్లో పాల్గొన్న తర్వాత మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హామీలను అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి ఉద్యమంలో పాల్గొన్న కార్మికుల ఎన్నికలలో ఓట్లను దండుకొని మోసం చేయటాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. వెంటనే ప్రభుత్వం సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నరసింహ. రైతు సంఘం మండల నాయకులు లడే రాములు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ వలిగొండ లింగయ్య, మహంకాళి బాలమ్మ, మల్లమ్మ, సత్తమ్మ, సువర్ణ, నరసింహ, శ్రీనివాస్, తదిపర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతి ఉపాధ్యాయులు కృషి చేయాలి

- వట్టిమర్తిలో ఉపాధ్యాయుల కొరతపై ప్రభుత్వానికి నివేదిస్తా
- కష్టంగా కాదు ఇష్టంతో చదవాలి - పరిశీలకులు





**చిట్యాలవిశాలభారతి:** విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంతో చదినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని రాష్ట్ర పటనోత్సవ, రీడింగ్ క్యాంపెయిన్ రాష్ట్ర పరిశీలకులు మాధగోని శంకరయ్య అన్నారు. చిట్యాల మండలంలోని ఆరెగుడెం, వట్టిమర్తి, బోయగుబ్బ ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించిన సందర్భంగా పరిశీలకులు శంకరయ్య మాట్లాడుతూ పఠనోత్సవం అమలును పరిశీలించి విద్యార్థులతో సంభాషించారు. కథలు చదవడం మరియు వాటి ఉచ్చారణ గురించి విద్యార్థులని అడిగారు. తెలుగులో గునింతాలు నేర్చుకోవాలని విద్యార్థులకి సూచించారు. హిందీలో వర్ణమాలను గుర్తించేలా విద్యార్థులతో అభ్యాసం చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు కష్టంతో గాక ఇష్టంతో చదవాలని సూచించారు.10/10 జిపిఎ సాధించిన విద్యార్థులకు తాను వ్యక్తిగతంగా పారితోషికం ఇస్తానని ప్రకటించి ప్రోత్సహించారు. వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలలో 110 మంది విద్యార్థులకి గాను ఇద్దరే ఉపాధ్యాయులు ఉండటంతో పరిశీలకుడు శంకరయ్య ఆశ్చర్యం వ్యక్తం చేసారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని ఉపాధ్యాయుల కొరతపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం డి.శ్రీనివాస్ రెడ్డి, ఆరేగూడేం పాఠశాల హెచ్ ఎం కె. ఉదయ, వట్టిమర్తి పాఠశాల హెచ్ ఎం వై.జానకి, బోయాగుబ్బ పాఠశాల హెచ్ ఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పి.సుధాకర్ రెడ్డి, ఎం.హేమలత, ఆధిలా బేగం, ఎన్.విజయ సారథి, జెబున్నీసా బేగం, ఉపాధ్యాయులు ఎన్. యదయ్య, పి.ఆనంద్, డి. సూర్య ప్రకాష్, పి. రామకృష్ణ, ఎం.నీరజ, బి.రాజు, ఎస్.మధుసూధన్, లు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**శేరిలింగంపల్లివిశాలభారతి:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్,వారి కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ పార్టీ శేరిలింగంపల్లి నాయకులు మంగళవారం వైసిపి పార్టీపై సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీధర్ అలాగే మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ రావును కలిసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలు గౌరవంగా ఉండాలని సమాజంలో నిర్మాణాత్మకమైన మార్పులు తీసుకురావాలని విమర్శలకు సబ్జిమర్శలు ఉండాలని కోరుకునే వారిలో పవన్ కళ్యాణ్ ఒకరిని అలాంటి పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగటం సరైనది కాదన్నారు. పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులపై వివిధ సామాజిక మాధ్యమాలలో అనుచిత పోస్టులను పెడుతూ వారి గౌరవానికి భంగం కలిగిస్తున్నారని మండిపడ్డారు. వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి మొదలు వైసిపిలోని సాధారణ కార్యకర్త వరకు పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం పట్ల కుటుంబ సభ్యుల పట్ల వాడుతున్న భాష,అసభ్య పదజాలం చూస్తుంటే సాధారణంగా రాజకీయాలపై మక్కువ ఉండి రాజకీయాల్లోకి వచ్చిన యువత ఆసక్తిని తగ్గించేలా ఉన్నాయన్నారు. వైసిపి అగ్రనాయకత్వం చేస్తున్న కామెంట్లు వాడుతున్న అసభ్య పదజాలం నిజంగా అభ్యంతరకరమని వారిపై చర్యలు తీసుకోవడంలో పోలీసు వ్యవస్థ నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించడం విచారకరమన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండేలా యువతను సామాన్య ప్రజానీకాన్ని దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన నైతిక బాధ్యత పోలీసులపై ఉందని తెలిపారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో తెలుగు రాష్ట్రాల గవర్నర్లతో పాటు రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేరిలింగంపల్లి నాయకులు బి .అరుణ్ కుమార్,కళ్యాణ్ చక్రవర్తి,దాక్షాయిని, హనుమంతు నాయక్,సందీప్, ఉపేందర్,నరేష్, ప్రవీణ్,అక్బర్, దుర్గాప్రసాద్,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ

- పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**చిట్యాలవిశాలభారతి:**కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశానుసారం చిట్యాల పట్టణంలోని శ్రీ కనుక దుర్గమ్మ గుడి సెంటర్ లో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్నవెంకటరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల ఉచిత కరెంట్ పై పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వంగ్య వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని అన్నారు. రైతులకు 3 గంటల ఉచిత కరెంటు చాలు అన్న రేవంత్ రెడ్డి తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని వచ్చే ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెపుతారని అన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మని దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మేండే సైదులు, కౌన్సిలర్స్ బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, నాయకులు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, మర్ల రాంరెడ్డి, బోయపల్లి శ్రీనివాస్, జిట్టా బొందయ్య, జగని బిక్షం రెడ్డి, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ కాకులారాపు బొర్రారెడ్డి పోలేపల్లి సత్య నారాయణ, జయారపు శివ ప్రసాద్, చిట్రగంటి ప్రవీణ్, ఆవుల ఆనంద్, నరేందర్ రెడ్డి,నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురం ప్రభుత్వ గెస్ట్ హౌస్ జిహెచ్ఎంసికి అప్పగింత

- **ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అధికారులకు పత్రాలు అందజేత**
- **మంత్రి హరీష్ రావు ఆదేశాలు అమలు**

**పటాన్ చెరువిశాలభారతి:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ ను మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బల్దియాకు అప్పగించారు. ఇటీవల పటాన్ చెరులో జరిగిన సభలో రామచంద్రపురం పరిధిలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉండటం మూలంగా ప్రజల అవసరాలకు వినియోగించుకోవడం సాధ్యం కావడం లేదని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకొని వచ్చారు. వారి విజ్ఞప్తి మేరకు వెంటనే మంత్రి హరీష్ రావు.. 24 గంటల్లోగా గెస్ట్ హౌస్ బల్దియాకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం.. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆర్డిఓ రవీందర్ రెడ్డి గెస్ట్ హౌస్ కు సంబంధించిన అనుమతి పత్రాలను జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్ లకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రామచంద్రపురం గ్రామ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి హయాంలో గెస్ట్ హౌస్ నిర్మించడం జరిగిందని తెలిపారు. తదనంతరం జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉండడంతో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్థానిక అధికారులకు వినియోగించుకోవడం వీలుకాలేదని తెలిపారు. ఈ అంశంపై మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆధునిక వసతులతో గెస్ట్ హౌస్ ను ఆధునీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జయ రాములు, ఆర్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## పెద్దకంజర్ల బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు విశాలభారతి :** పటాన్ చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు..**
మండల కేంద్రమైన గుమ్మడిదలలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బండ్ల ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.



## నేడు పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా
# బీఆర్ఎస్ పార్టీ నిరసనలు

- **తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరి దుర్మార్గం**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరువిశాలభారతి :**
తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ప్రకటనను నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటన తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ వైఖరినీ అద్దం పడుతోందని విమర్శించారు. ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీదన్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని విమర్శించారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తాలో నిర్వహించబోయే నిరసన కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొననున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలు, జిహెచ్ఎంసి డివిజన్ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలు దహనం చేసి, ఆ పార్టీ వైఖరిని ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి ఇంటికి ఆసరా..ప్రతి గడపకి సంక్షేమం

- **శరవేగంగా దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాల లబ్ధిదారుల ఎంపిక**
- **పూర్తి పారదర్శకతతో పథకాల అమలు**
- **నిరుపేదలకు 75 గజాల ఇళ్ల స్థలాల పంపిణీ**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం**



**పటాన్ చెరువిశాలభారతి :** స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు భరోసాను అందిస్తూ.. ప్రతి పేదవాడి ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ఇంట్లో సంక్షేమం ఇంటి ముంగిట అభివృద్ధి లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ అధ్యక్షతన.. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాబోయే మూడు నెలల్లో దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, అర్హులైన నిరుపేదలకు 75 గజాల ఇళ్ల స్థలం పథకాలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటిస్తూ, చివరి లబ్ధిదారుడికి సైతం పథకాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.

దళితుల ఆర్థిక స్వావలంబన కోసం సీఎం కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి, లబ్ధిదారుడికి నేరుగా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవనోపాధికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా పటాన్ చెరు, జిన్నారం, గుమ్మడిదల మండలాల పరిధిలో వంద మంది లబ్ధిదారులకు దళిత బంధు ద్వారా వివిధ యూనిట్లు మంజూరు చేసి, వ్యాపారాలు విజయవంతంగా నిర్వహించేలా అండగా నిలిచామని తెలిపారు. రెండో విడతగా నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరయ్యాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాలు, మూడు మున్సిపాలిటీలు, మూడు కార్పొరేటర్ల డివిజన్లకు వందమంది లబ్ధిదారుల చొప్పున అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న బీసీలకు ఆర్థిక చేయూతను అందించాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఇటీవల బీసీ బంధు పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 1722 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. విడతల వారీగా అర్హులందరికీ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని మూడు వేల మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి జరగనుందని తెలిపారు. త్వరితగతిన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి అర్హులైన నిరుపేదలకు 75 గజాల ఇళ్ల స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అతి త్వరలో ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభం కానుందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం వ్యాప్తంగా 40 వేలకు పైగా రెండు పడకగదుల ఇల్లు నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. వీటిలో పది శాతం స్థానికులకే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన యువతి యువకులకు సొంత నిధులచే ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అర్హత ఉన్నప్పటికీ డ్రైవింగ్ లైసెన్సులు తీసుకోకపోవడం మూలంగా యువత ప్రమాదాలకు గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఈ నెలలోనే ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు ప్రతి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ జగదీష్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చారి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటేష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# కొల్లూరులో వైభవంగా బోనాల మహోత్సవం

**పాల్గొన్న బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరువిశాలభారతి :** తెల్లపుర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో ఎల్లమ్మ, పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత నీలం మధు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన పలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న నీలం మధుకు ఘనంగా సత్కరించారు. పోచమ్మ అమ్మవారు ప్రజలను సుఖ సంతోషాలతో చూడాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామ్ సింగ్ నాయక్, డిస్కో మల్లేష్ యాదవ్, రాములు, అనంతయ్య, సురేష్, కృష్ణ, రవి వీరేశం, శ్రీను, మధు, శ్రీధర్, హరీష్,నరసింహ, ప్రవీణ్, మహేష్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి కేటిఆర్ ను కలిసిన భూపాల్ రెడ్డి

**పటాన్ చెరు విశాలభారతి:** తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కలిశారు. తనకు అవకాశం కల్పించిన సందర్భంగా మంత్రి కేటిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి భూపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ శ్రీకాంత్ గౌడ్

**పటాన్ చెరు విశాలభారతి :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ జడ్పిటిసి, బీజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ శంషాబాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంబాబు గౌడ్, భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నే శ్రీకాంత్, పటాన్ చెరు మండల ఉపాధ్యక్షుడు సాయి కుమార్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధనరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ సంగమేష్, యస్.ఆర్.కే యువసేన సభ్యులు శకిల్, రాము, రాహుల్, నవీన్, బన్నీ గౌడ్, సూరజ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నిధులు పుష్కలం ప్రతిపాదనే ఆలస్యం



- **స్పష్టీకరించిన కేంద్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ మహమ్మద్ అస్లం**

**పటాన్చెరు విశాలభారతి:** ఏ విద్యా సంస్థలోని అధ్యాపకులైన ఫలానా అంశంపై పరిశోధన చేపడతామని, అందుకు తగ్గ అర్హతలను చూపుతూ ప్రతిపాదనలు పంపితే, దానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని భారత శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పూర్వ సలహాదారు, బయోటెక్నాలజీ (డీబీటీ) కన్సల్టెంట్ డాక్టర్ మహమ్మద్ అస్లాం చెప్పారు. హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో డీబీటీలో పరిశోధనఅభివృద్ధికి నిధుల లభ్యత అవకాశాలు అనే అంశంపై మంగళవారం ఆయన అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. ఒక పరిశోధనా ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులను సాధించుకోవాలంటే, ముందుగా ప్రాజెక్టు ప్రతిపాదన చాలా ముఖ్యమైనదని, దాని గురించి విడమరిచి చెప్పగలగాలని ఆయన స్పష్టీకరించారు. ఓ ప్రాజెక్టుకు నిధుల ప్రతిపాదన వచ్చినప్పుడు నిపుణుల కమిటీ ఆ ప్రాజెక్టు పేరు, దాని లక్ష్యాలను మాత్రమే కాకుండా సాధ్యాసాధ్యాలు, పరిశోధనాంశాన్ని ఎలా నిర్వచించారు వంటివన్నీ ముందుగా పరిశీలిస్తారని చెప్పారు. పరిశోధనలకు నిధులను సమకూర్చే ఏ ప్రభుత్వ సంస్థ అయినా ముందుగా ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తుందని, ఆ ప్రతిపాదన చేసిన వ్యక్తి ఏమి చదివారు, ఎన్ని పరిశోధనా పత్రాలను ప్రచురించాడు వంటివన్నీ పరిశీలించాకే ప్రజెంటేషన్ కోసం ఆహ్వానిస్తామన్నారు. ప్రస్తుతం బయోటెక్నాలజీ అనేది అంతర్ విభాగ అంశంగా పరిణమించిందని, బయో ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు ఇంజనీరింగ్ విభాగాల సహకారం కూడా అవశ్యమని చెప్పారు.పరిశోధనా ప్రాజెక్టులను రూపొందించడానికి ఆయా విద్యా సంస్థలలో సొంత యంత్రాంగం ఉండాలని, ఆలోచనలను ప్రేరేపించే సమావేశాలను తరచుగా నిర్వహించాలని, అంతర్ విభాగ అధ్యాపకుల మధ్య చర్చలు, సూచనలు, సలహాలు తీసుకోవాలని డాక్టర్ అస్లాం సూచించారు. తొలుత, గీతం పరిశోధనఅభివృద్ధి విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గణపతి అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేయగా, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. గీతం లోని వివిధ విభాగాలకు చెందిన పరిశోధనలు చేపట్టాలనే ఆసక్తి ఉన్న అధ్యాపకులు పలువురు ఈ ముఖాముఖిలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



# కాంగ్రెస్‌ను విమర్శిస్తే ఖబర్దార్..

- **తెలంగాణలో బీఆర్ఎస్ ఖేల్ ఖతం**
- **టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్**



**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్నికల సమయంలో ఉచిత కరెంట్ ఇస్తాం, రైతులకు రుణ మాఫీ చేస్తాం, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీల వర్షం కురిపించి, అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులను సరైన న్యాయం జరిగిందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం చేసి కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని చాటుకుందన్నారు. బీఆర్ఎస్ మంత్రులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి మంత్రి కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేతల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, మరో మూడు నెలల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతున్నాని గాలి అనిల్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటను సరైన సమయంలో కొనుగోలు చేయకుండా, కొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా అన్నదాతలను మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదని, కుట్రలతో కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అనిల్‌కుమార్ స్పష్టం చేశారు.




## ఏడుగుళ్ల పోచమ్మ పాటల సిడిని విడుదల చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు- విశాలభారతి :**

పటాన్ చెరు పట్టణంలోని ఏడుగుళ్ల పోచమ్మ తల్లి భక్తి గీతాల సిడిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఘనంగా విడుదల చేశారు. ఎమ్మెల్యే సహకారంతో జానపద కళాకారుడు వడ్ల నాగేష్ ఆధ్వర్యంలో స్వయంగా రచించి ఆలపించిన బోనాల పాటలను ఎమ్మెల్యే చేతుల మీదుగా విడుదల చేశారు. పాటలు అద్భుతంగా ఉన్నాయని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గాయకుడు నాగేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా గాయకుడు నాగేష్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, షకీల్, సందీప్ రెడ్డి, మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# ఉ.పా చట్టాన్ని రద్దు చేయాలి

- మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రొఫెసర్ల పై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్గొండ నాగయ్య, దరావత్ రవి

**సూర్యాపేటవిశాలభారతి:** ప్రొఫెసర్లపై, మేధావులపై, ఉద్యమకారులపై పెట్టిన ఉ.పా అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టరేట్ సీసీ శ్రీదేవి కి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్గొండ నాగయ్య, దరావత్ రవి పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని బాధ్యతాయుత పౌరులుగా ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రజా సంఘాల నాయకులను, యూనివర్సిటీ విద్యార్థులను, ప్రొఫెసర్లను, టీచర్లను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ ఉపా లాంటి నల్ల చట్టాలను ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం నిర్బంధిస్తున్నదని అన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం, రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా రూపొందించబడ్డ చట్టం. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిత్యం ప్రజల్లో జీవించే మేధావులు, ఉద్యమకారులు, ప్రజా సంఘ నాయకులపై ఏలాంటి ప్రాథమిక ఆధారాలు లేకుండానే కేసులు నమోదు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి కేసులతో కేంద్ర ప్రభుత్వం నియంతృత్వంగా ఉద్దేశపూర్వకంగా ప్రశ్నించే వారిని నిర్బంధిస్తున్నది అని అన్నారు. ఉ పా చట్టాలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదమని సుప్రీంకోర్టు న్యాయమూర్తులే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం తన పని తను చేసుకుంటోందని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ చట్టం కింద అరెస్టైన ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు, మేధావుల పై పెట్టిన కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని, ఈ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, గిరిబాబు, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి బండి రవి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, పివైఎల్ జిల్లా కమిటీ సభ్యులు అనంతోజు రవి, ఇరుగు సురేష్, బాదే నాగరాజు, దూదిపాల ప్రవీణ్, సమద్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**శేరిలింగంపల్లి-విశాలభారతి:**



ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి పరిధిలోని ఆదర్శ్ నగర్ కాలనీలో గల సంక్షేమ సంఘం భవనములో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ సమాజంలోని అన్ని సమస్యలకు కారణం అధిక జనాభాయే అని అన్నారు. ఐక్యరాజ్యసమితి వారు 1990 సం. జూలై 11వ తేదీ నుండి ఈ ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం లింగ పరమైన సమానత్వం యొక్క శక్తిని చాటడం,అనంతమైన అవకాశాలను మహిళలు, బాలికలు అందిపుచ్చుకునేలాగ చూడటం,ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రోజురోజుకూ విపరీతంగా పెరిగిపోతున్న జనాభా వలన కలిగే అనర్థాలను వివరించడంతో పాటు అధిక జనాభా పెరగకుండా చేపట్టే చర్యలను వివరించడం. ప్రపంచ జనాభా 2022 సంవత్సరపు చివరి నాటికి ఎనిమిది బిలియన్ల(800 కోట్లు)కు చేరుకుందని, అలాగే భారతదేశ జనాభా కూడా 142 కోట్లకు పైబడి చేరుకుందని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొందన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా చైనా, భారత్ లు ఉన్నాయి. ప్రపంచంలో ఆసియా ఖండంలోనే అత్యధిక జనాభా ఉంది అని అన్నారు. భారతదేశంలో రోజుకు 79,726 మంది జన్మిస్తున్నారు. ఈ విధంగా జనాభా పెరుగుతూ ఉంటే ప్రకృతి వనరులు కూడా రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ జనాభా పెరుగుదల పెద్ద సమస్యగా మారింది. అధిక జనాభా వల్ల పేదరికం, నిరుద్యోగం, వనరుల లేమి, ఆహార కొరత, విద్య, వైద్యం అందరికి అందుబాటులో లేకపోవడం, జీవన ప్రమాణం తగ్గడం, త్రాగు మరియు సాగు నీటికి కొరత ఏర్పడటం, అభివృద్ధికై పెట్టుబడుల తగ్గుదల, అంతేకాకుండా పర్యావరణం దెబ్బతినడం లాంటి సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. జనాభా పెరుగుదలను అరికట్టే ఏకైక పరిష్కార మార్గం కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించడమే అని ఉద్బోదించారు. సమాజంలో కుటుంబ నియంత్రణ పాటించడానికి టార్గెట్ దంపతులు. పురుషునికి 45 సం. లు, స్త్రీలు 42 సం. లు లోపు ఉన్నవారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు అర్హులు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ పద్దతులు వ్యాసెక్టమి, ట్యూబెక్టమీ, డబల్ బటన్ హోల్ ఈ మూడు శాశ్వత పద్దతులు. తాత్కాలిక పద్దతులు ఓరల్ పిల్స్, కాపర్ టీ, కండోమ్స్, అంతరా ఇంజక్షన్లు(మూడు నెలలకు ఒకమారు) మొదలైనవి. అర్హులైన ప్రతి ఒక్కరూ కూడా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో సమాన అవకాశాలు పొందుతున్నారు కావున, ముఖ్యంగా యువ దంపతులు తాము జన్మనిచ్చే సంతానంలో లింగవివక్ష చూపించకుండా ఆడైనా, మగైనా 'మనమిద్దరము మనకొక్కరు' అనే కాన్సెప్టుతో ఉన్నయెడల జనాభా పెరుగుదలను కొంతవరకు నివారించవచ్చు. అందరూ ఆ దిశగా ఆలోచన చేయాలని కోరారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ, కుటుంబ సంక్షేమం కోసం నిత్యం కృషి చేసే ఆశా వర్కర్స్ అందరికీ శాలువా మరియు బహుమతులతో ఆత్మీయ సత్కారం చేయటం జరిగింది. 'చిన్న కుటుంబమే చింతలేని కుటుంబం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీయుతులు మల్లారెడ్డి, సాంబశివ గౌడ్, వాణి సాంబశివరావు, జనార్ధన్, విష్ణు ప్రసాద్, శివరామకృష్ణ, బాలన్న తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు క్రీడా సామగ్రిని అందజేసిన దశమి ల్యాబ్స్

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం వెలిమినేడు దశమి ల్యాబ్ హెచ్ ఆర్ అశోక్ ఆధ్వర్యంలో 15వేల రూపాయల విలువైన క్రీడా సామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతూరి సైదులు గౌడ్ కి అందజేశారు. దశమి హెచ్ఆర్ అశోక్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఈ పాఠశాలకి దశమి ల్యాబ్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా దశమి ల్యాబ్ యాజమాన్యానికి సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహా, హెచ్ఎం సైదులు, ఎస్ఎంసి చైర్మన్ నరసింహ ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హెచ్ ఆర్ అశోక్ కి కృతజ్ఞత సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చాపల సతీష్ ,వార్డు మెంబర్ మేడి ఉపేందర్ పాఠశాల ఉపాధ్యాయులు జి. రవీందర్ రెడ్డి, ఆర్. శ్రీనివాస్, పి.శోభారాణి, ఎండి.ఇమామ్ కరీం, జి.సరిత, సుధ మరియు మహేందర్ రెడ్డి ప్రభాకర్ గ్రామ యువకులు అశోక్, నవీన్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## ఆరవ రోజు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

**శాలిగౌరారం విశాలభారతి:** గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఆరో రోజుకు చేరుకున్నది. ఆరు రోజులైనా ప్రభుత్వానికి స్పందన లేకుండా పోయిందని కార్మికులుఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులంతా ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారు కావడమే ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల అంటే చిన్న చూపు ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించి కార్మిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నమన్నారు. కార్మికులంతా ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, సమస్య పరిష్కరించేంతవరకు కూడా సమ్మె విరమించేది లేదని, ప్రభుత్వం దిగి రాకుంటే త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండలం అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు మండల ఉపాధ్యక్షులు వడ్లకొండ నగేష్ కార్యదర్శి షర్టు వెంకన్న కోశాధికారి మద్ది మల్లేష్ గంగారం వీరయ్య మందుల సాయిలు సైదులు వెంకన్న మల్సూరు ఉపేందర్ గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.



## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మండల పాస్టర్లు

**నూతనకల్ విశాలభారతి:** నూతనకల్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ నరేష్ ను మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పాస్టర్లు పోలీస్ స్టేషన్ నందు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలో క్రైస్తవులకు తగు రక్షణ కల్పించాలని కోరారు.దానిపై ఎస్సై నరేష్ సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ ,.పి.మార్కు ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఎం రాబర్ట్ పాస్టర్ బి స్టీఫెన్ బ్రదర్ యన్ సైమన్ బ్రదర్ యన్ మనష్షే తదితరులు పాల్గొన్నారు



## పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**దున్న శ్రీనివాస్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు**

**నడిగూడెం విశాలభారతి:** గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్న శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గత ఆరు రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పాత్రికేయులతో కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ చర్యలు చేపట్టాలని కోరారు. పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె వల్ల గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించిందని అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని. తక్షణమే వారితో సంప్రదింపులు జరిపి వారి కోరికలు తీర్చాలన్నారు. కరోనా ను సైతం లెక్కచేయకుండా అద్భుత సేవలందించిన కార్మికుల సమస్యలను గుర్తించి పరిష్కారం చూపాలన్నారు. పాత్రికేయులు మందుల రాంబాబు, కుంచం ఉపేందర్, సిపిఎం మండల కార్యదర్శి సిఐటియు మండల అధ్యక్షులు చిమట నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ నియంత్రణ సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం

- ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఇన్చార్జ్ DMHO డాక్టర్ హర్షవర్ధన్ పిలుపు

**సూర్యాపేటవిశాలభారతి :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సూర్యాపేట కార్యాలయ సిబ్బంది మరియు అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఇన్చార్జ్ డిఎంహెచ్ఓ Dr హర్షవర్ధన్ మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల కలిగే అవసరాలు ,అనర్థాలు ,పరిపాలన అంశాలు ,మౌలిక వసతులు మరియు మానవ జీవన ప్రమాణాల గురించి అవగాహన కల్పించాలని,11 జులై 2023 ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో జనాభా పెరుగుదలపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ,అంగన్వాడీ కార్యకర్తలు అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ సంక్షేమ పద్ధతులపై అవగాహన కల్పించుటకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మన జనాభా 140 కోట్లు ప్రపంచ జనాభాలో 17.85%తో ప్రస్తుతం మన దేశ జనాభా పెరుగుదల రేటు 0.99 గా ఉన్నది. మన దేశంలో ఒక చదరపు కిలోమీటర్ కు 464 మంది నివసిస్తున్నారు. ప్రతి సంవత్సరం వెయ్యి జనాభాకు అదనముగా పదిమంది జమ అవుతున్నారు.దీనివలన ఎన్ని ప్రణాళికలు చేసినా జనాభా విస్ఫోటనం వలన అనేక ఆర్థిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది. కావున ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యపరిచి జనాభా స్థిరీకరణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన వైద్య సిబ్బందికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో DSO డాక్టర్ నాజియా ,డి ఐ ఓ డాక్టర్ వెంకటరమణ ,అంజయ్య DEMO, భాస్కర్ ,సైదులు ,యాదగిరి,CHOశోభారాణి ,వెంకటరమణ ,యమునా, ఉమా, మల్లిక తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**కోదాడ విశాలభారతి:** రైతులకు మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందంటూ అమెరికాలో జరుగుతున్న తానా సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కోదాడ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయం పండగల మారడాన్ని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల విషం కక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే బేషరతుగా తెలంగాణ రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మా, మధుసూదన్, కౌన్సిలర్లు కోట మధు, కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్, గుండెల సూర్యనారాయణ, ఖాజా మొయినుద్దీన్, చింతల నాగేశ్వరరావు, గ్రంధాలయ చైర్మన్ రహీం, సంపేట ఉపేందర్, పోటు రంగారావు, బత్తుల ఉపేందర్, టిఆర్ఎస్వి అధ్యక్షులు వంశీ నాని, ముస్తఫా, అబిధర్ నాయుడు, సంగిశెట్టి గోపాల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులందరికీ రుణాలు అందించాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య**

**జఫర్ గడ్ విశాలభారతి:** స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులందరికీ కొత్త రుణాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జఫర్గడ్ మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బ్యాంకు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని రైతు బ్యాంకు ఖాతాలు ఓల్డ్ లో పెట్టొద్దని పాత బాకీల కింద రైతుబంధు ధాన్యం డబ్బులు ఉపాధి హామీ డబ్బులు జమ చేయకుండా రైతులకు వెంటనే అమలు చేయాలన్నారు.బుక్కు అడ్జస్ట్మెంట్ విధానం ఆపాలి అన్నారు.రైతులు వ్యవసాయం చేయడానికి ప్రస్తుతం పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని రైతు బ్యాంకు ఖాతాలో జమ చేసిన రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు.యాసాంగిలో పంట నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు రూపాయి అందలేదని వానకాలం పెట్టుబడుల కోసం రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి ఇబ్బందులు పడుతున్నారని ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకుల్లో ప్రజల వద్ద సేకరించిన డిపాజిట్ల నుండి 18% చిన్న స్వర్ణకార రైతులకు పంట రుణాలు ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ బ్యాంకు మేనేజర్లు అమలు చేయడం లేదని మండి పడ్డారు.ఆర్.బి.ఐ నిబంధనలు అమలు చేయని బ్యాంకు మేనేజర్లపై చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నక్క యాకయ్య,కాట సుధాకర్, వేల్పుల పెద్ద రాములు, నీరటి కొమురయ్య, ఎర్ర రవి, ఎస్కే ఇక్బాల్,కుమార్, మొగిలి,ప్రసాదు,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ కు కట్టుబడి ఉంది**
**చెవిటి వెంకన్న యాదవ్**



**సూర్యాపేటవిశాల భారతి:** అమెరికా NRI ల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ పార్టీ వక్రీకరించింది.తెలంగాణలో 8 గంటల ఉచిత విద్యుత్ సరిపోతుంది అన్నారు అని కానీ మేము 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ప్రారంభించిన విషయం బీఆర్ఎస్ నాయకులు గుర్తించాలన్నారు.వైస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్, చంద్రబాబు పక్కన ఉన్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ కు కట్టుబడి ఉందని, మేము రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు పని చేస్తామన్నారు.రైతులను తప్పు దోవ పట్టించడానికే కేటీఆర్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

## నేడు జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి



**హుజూర్ నగర్ విశాల భారతి:** నేడు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని హుజూర్ నగర్ లోని ప్రభుత్వ జూనియర్ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రరావు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు దాటుతున్న కూడా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేదు, విద్యాశాఖ పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పూర్తి స్థాయిలో అందించలేదు, ప్రభుత్వ విద్య సంస్థలలో ఖాళీగా ఉన్న ఏ ఒక్క పోస్టును కూడా ప్రభుత్వం భర్తీ చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇన్చార్జి ఎంఈఓ, డిఈఓలతోనే విద్యాశాఖ నడుస్తుంది అని అన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీ చేస్తున్నారు, పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలల్లోనే బహిరంగంగానే అమ్ముతున్నారు కనీస నిబంధనలు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు ప్రవీణ్, వినోద్, గౌతమ్, నాగరాజు, మహేష్, చంటి, చినబాబు తదితరులు పాల్గొన్నారు.



## భోళా శంకర్ నుంచి గ్రాండ్ సెలబ్రేషన్ సాంగ్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి మెగా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్' నుంచి ఒక పాట చిత్రీకరణ జరుగుతుండా ఒక వీడియోను లీక్ చేసారు మెగాస్టార్. ఆ పాట మేకింగ్‌లోని గ్రాండ్‌నెస్ చూసి అభిమానులు థ్రిల్ అయ్యారు. స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటూ రామ బ్రహ్మం సుంకర భారీ కాన్వాస్‌లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈరోజు, మేకర్స్ జామ్ జామ్ జజ్జనక పాటను విడుదల చేశారు. ఇది భోళా శంకర్ గ్రాండ్ సెలబ్రేషన్ సాంగ్. మహతి స్వర సాగర్ పార్టీ, సెలబ్రేషన్ వైబ్‌లను కలిగి ఉన్న పాటని స్వరపరిచారు. అనురాగ్ కులకర్ణి, మంగ్లీ అద్భుతంగా ఆలాపించారు. కాసర్ల శ్యామ్ మాస్ ని ఆకట్టుకునే లిరిక్స్ అందించారు. మధ్యలో పాపులర్ ఫోక్ నెంబర్ నర్సపల్లెని మిక్స్ చేయడంతో పార్టీ వైబ్ మరొక స్థాయికి వెళ్ళింది. చిరంజీవి డాన్స్ మూమెంట్స్ మెస్మరైజింగా వున్నాయి. పాటలో లైవ్లీగా కనిపించారు మెగాస్టార్. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ పాటలో చిరంజీవితో పాటు తమన్నా భాటియా, కీర్తి సురేష్, సుశాంత్ అలరించారు. సంగీత్, ఇతర వేడుకలకు ఈ పాట ఫస్ట్ ఛాయిస్ గా నిలవనుంది. భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## రెగ్యులర్ షూట్‌లో డబుల్ ఇస్మార్ట్

ఉస్తాద్ రామ్, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ రెండోసారి కలిసి చేస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' డబుల్ ఇంపాక్ట్ అందించబోతోంది. కథ, క్యారెక్టర్ డిజైన్, మేకింగ్, స్కేల్, స్పాన్, బడ్జెట్ ఇలా సినిమాకు సంబంధించిన ప్రతిదీ ఇస్మార్ట్ శంకర్‌లో చూసిన దానికి రెట్టింపు ఉంటుంది. పూరి కనెక్ట్‌స్‌పై పూరీ జగన్నాథ్, ఛార్మి కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విషు రెడ్డి సీఈవో. డబుల్ ఇస్మార్ట్ లాంచింగ్ ఈవెంట్ నిన్న హైదరాబాద్‌లో జరిగింది. రేపటి నుంచి (జూలై 12) రెగ్యులర్ షూట్ ప్రారంభం అవుతుంది. ఈలోగ రామ్ తన క్యారెక్టర్ కోసం ప్రిపేర్ అయ్యారు. తన ట్రాన్స్ ఫర్మేషన్ తో అందరినీ డబుల్ ఇస్మార్ట్ వరల్డ్ లోకి వెళ్లనున్నారు రామ్ . డబుల్ ఇంపాక్ట్ అందించడానికి రామ్ ఇస్మార్ట్ శంకర్‌గా బంగర్ అవతార్‌కి తిరిగి వచ్చారు. ఈ పాత్ర కోసం చిన్న, స్పైక్డ్ హెయిర్‌స్టైల్‌తో స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రీక్వెల్ అతని మెదడులో చొప్పించిన చిప్‌ను చూపించింది. తల వెనుక భాగంలో ఉన్న కట్ సూచించినట్లుగా డబుల్ ఇస్మార్ట్ డబుల్ రేంజ్‌లో వుంటుందని అర్థమౌతుంది. ఇది క్యురియాసిటీని డబుల్ చేస్తోంది. పూరి జగన్నాథ్ చాలా పెద్ద స్పాన్ కలిగి కథ రాశారు. ఇది అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో భారీ బడ్జెట్‌తో రూపొందనుంది. రామ్‌ని ఇస్మార్ట్ శంకర్ కంటే మాసియర్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నారు పూరి జగన్నాథ్. డబుల్ ఇస్మార్ట్ పాన్ ఇండియా విడుదల కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో మార్చి 8, 2024న మహా శివరాత్రికి విడుదలకు సిద్ధమవుతోంది.





## లియో షూటింగ్ పూర్తి

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ ల క్రేజీ ప్రాజెక్ట్ 'లియో' కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ఈ రోజుతో 'లియో' షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హీరో విజయ్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన స్టిల్స్ ని విడుదల చేశారు మేకర్స్. 7 స్క్రీన్ స్టూడియోపై ఎస్ ఎస్ లలిత్ కుమార్ నిర్మిస్తుండగా, జగదీష్ పళనిసామి సహనిర్మాత గా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో భారీ తారాగణం కనిపించనుంది. విజయ్ సరసన త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తుండగా, సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ సర్జా, గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ అలీఖాన్, మాథ్యూ థామస్, శాండీ మాస్టర్ తదితరులు ఇతర ప్రముఖ తారాగణం. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం సమకూరుస్తుండగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్, ఎన్. సతీస్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. రామ్‌కుమార్ బాలసుబ్రమణియన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. అక్టోబర్ 19న లియో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.



## ఈ బ్యూటీ లక్ మామూలుగా లేదు

టాలీవుడ్ లో ప్రస్తుతం మోస్ట్ ట్రెండింగ్ ఐటెం క్వీన్ గా ఊర్వశీ రౌతేలా దూసుకుపోతోంది. మిస్ యూనివర్స్ అందాల పోటీల ద్వారా గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ తరువాత నటిగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. అక్కడి నుంచి వెనక్కి తిరిగి చూసుకునే ఛాన్స్ లేకుండా వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. గ్రేట్ గ్రాండ్ మస్తి సినిమా ఊర్వశీ రౌతేలా మంచి ఇమేజ్ తీసుకొచ్చింది. హీరోయిన్ గా కంటే ఐటెం క్వీన్ గానే బాలీవుడ్ లో కూడా ఈ బ్యూటీ ఎక్కువ పాపులారిటీ సొంతం చేసుకుంది. అందాల ప్రదర్శనలో ఎలాంటి హద్దులు పెట్టుకోకుండా గ్లామర్ ని షోకేస్ చేస్తూ ఉంటుంది. ఈ కారణంగానే ఐటెం సాంగ్స్ ఎక్కువగా ఆమెకి ఇమేజ్ తీసుకొచ్చాయి. హేట్ స్టోరీ 4లో మెయిన్ లీడ్ చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. బాలీవుడ్ చేసిన సినిమాలు తక్కువే అయిన అత్యధికంగా రెమ్యునరేషన్ తీసుకునే వారిలో ఊర్వశీ రౌతేలా టాప్ లో ఉంటుంది. మోడలింగ్ ద్వారా ఈమెకి ఎక్కువ ఆదాయం వస్తూ ఉంటుంది. అలాగే సోషల్ మీడియాలో ఇన్ స్టాగ్రామ్ ద్వారా కూడా మంచి పాపులారిటీ సొంతం చేసుకుంది.

ఇదిలా ఉంటే వాల్తేర్ వీరయ్య సినిమాతో స్పెషల్ సాంగ్ ద్వారా ఈ బ్యూటీ టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఆ సాంగ్ హిట్ కావడంతో ఇప్పుడు వరుస సినిమాలలో అవకాశాలు సొంతం చేసుకుంటోంది. అఖిల్ ఏజెంట్ సినిమాలో కూడా ఐటెం సాంగ్ లో కనిపించింది. ఇప్పుడు పవన్ కళ్యాణ్ తేజ్ బ్రో సినిమాలో మైడియర్ మార్కండేయ సాంగ్ లో స్పెషల్ అపీరియన్స్ ఇచ్చింది. రామ్ పోతినేని బోయపాటి కాంబోలో తెరకెక్కుతోన్న స్కంద సినిమాలో కూడా ఊర్వశీ రౌతేలా ప్రత్యేక గీతంలో కనిపించబోతోంది. ఇప్పటికే ఈ సాంగ్ ని షూట్ చేసినట్లు తెలుస్తోంది. తెలుగులో ఒక్కో సాంగ్ కి రెండు కోట్ల వరకు ఈ బ్యూటీకి రెమ్యునరేషన్ గా ఇస్తున్నారంట. మొత్తానికి టాలీవుడ్ లో స్పెషల్ సాంగ్స్ ద్వారా ఊర్వశీ రౌతేలా దూసుకుపోతోందని చెప్పాలి. ఈమెకి లక్ భాగా కలిసిస్తోందని టాలీవుడ్ సర్కిల్ లో చెప్పుకుంటున్నారు.



## ఆగస్ట్ 12న 'ఉస్తాద్'

కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకుంటున్న యంగ్ హీరో శ్రీసింహా కోడూరి. ఆస్కార్ విన్నింగ్ డైరెక్టర్ ఎం.ఎం.కీరవాణి కొడుకు అయినప్పటికీ తనదైన రూట్‌ను ఏర్పరుచుకుంటూ ముందుకు వెళుతున్నారు శ్రీసింహ. మత్తు వదలరా, భాగ్ సాలే వంటి వైవిధ్యమైన చిత్రాలతో ఆకట్టుకున్న ఈయన ఆగస్ట్ 12న 'ఉస్తాద్' చిత్రంతో మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. 'ఉస్తాద్' మూవీ అనౌన్స్‌మెంట్ రోజు నుంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఈ మూవీలో కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్. వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై 'ఉస్తాద్' చిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఇప్పుడు దర్శక నిర్మాతలు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసే పనిలో ఉన్నారు. రీసెంట్‌గా విడుదలైన టీజర్.. 'రోజు..' అనే సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో, పరిమితమైన బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఆడియెన్స్‌ను అలరిస్తుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

## తెలుగులో రానున్న "తారకాసుర"!



కన్నడలో సంచలన విజయం సాధించిన "తారకాసుర" చిత్రం అదే పేరుతో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. శ్రీజా మూవీస్ పతాకంపై "విజయ్ భాస్కర్ రెడ్డి పాళ్యం" ఈ చిత్రాన్ని తెలుగులో అందిస్తున్నారు. రవికిరణ్ మాన్విత హరీష్ జంటగా నటించిన ఈ చిత్రంలో ప్రముఖ హాలీవుడ్ నటుడు డేని సపని ముఖ్యపాత్ర పోషించడం విశేషం. "పద్మశ్రీ" ఫేమ్ చక్రవర్తి, తృప్తి శుక్లా సెకండ్ హీరోహీరోయిన్లుగా... శాంసన్ యోహాన్ విలన్ గా నటించిన ఈ చిత్రానికి చంద్రశేఖర్ బండియప్ప దర్శకత్వం వహించారు! ఈ చిత్రం త్వరలో తెలుగులో రానున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత విజయ్ భాస్కర్ రెడ్డి, విలన్ పాత్రధారి శాంసన్ యోహాన్, సెకండ్ హీరోయిన్ తృప్తి శుక్లా, సెకండ్ హీరో పద్మశ్రీ ఫేమ్ చక్రవర్తి పాల్గొనగా... ప్రముఖ దర్శకులు నగేష్ నారదాసి, ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సాయివెంకట్, పద్మిని నాగులపల్లి ముఖ్య అతిధులుగా హాజరై... కన్నడలో ఘన విజయం సాధించిన "తారకాసుర" చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించాలని అభిలషించారు.

## సినిమా చూస్తే మన జీవితంలో జరిగినట్టే అనిపిస్తుంది

హీరోయిన్ వైష్ణవీ చైతన్య



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని ఎసకేఎన్ నిర్మించారు. ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే బేబీ సినిమాలోని పాటలు సెన్సేషన్‌ను క్రియేట్ చేశాయి. విజయ్ బుల్గానిన్ ఇచ్చిన సంగీతం సినిమాకు ప్రాణంగా నిలిచింది. టీజర్, ట్రైలర్‌లో సాయి రాజేష్ రాసిన డైలాగ్స్ అందరినీ కదిలిస్తున్నాయి. ఈ మూవీ జూలై 14న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో చిత్ర హీరోయిన్ వైష్ణవీ చైతన్య మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలేంటంటే.. నా పేరు వైష్ణవీ చైతన్య. యూట్యూబర్‌గా, కారెక్టర్ ఆర్టిస్ట్‌గా, సోషల్ మీడియా ఇంఫ్లూయెన్సర్‌గా కొందరికి తెలుసు. బేబీ అనేది హీరోయిన్‌గా నా మొదటి సినిమా. సాయి రాజేష్ గారు నాకు హీరోయిన్‌గా అవకాశాన్ని ఇచ్చారు. హీరోయిన్ అవ్వాలనే కోరికతోనే ఇండస్ట్రీకి వచ్చాను. ఇప్పటికి నా ప్రయాణం మొదలుపెట్టి ఎనిమిదేళ్లు అవుతోంది. కానీ నాకు ఇంత మంచి అవకాశం వస్తుందని అనుకోలేదు. ఈ పాత్ర వచ్చినప్పుడు ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు. కథ విని షాక్ అయ్యాను. నాకు ఓ మంచి అవకాశం లభించిందని అనుకున్నాను. ఈ పాత్రను పోషిస్తానా? లేదా? అని నా మీద నాకు నమ్మకం లేనప్పుడు సాయి రాజేష్ గారు నన్ను నమ్మారు. నా జీవితానికి ఇది చాలా గొప్ప, పెద్ద అవకాశం. ప్రతీ యాక్టర్ అంతిమ లక్ష్యం సినిమానే. నేను యూట్యూబ్ వరకేనా? అని అనిపించింది. కానీ సాయి రాజేష్ గారు నన్ను నమ్మారు. నాలో ధైర్యాన్ని నింపారు. షూటింగ్ కోసం సెట్‌లోకి వచ్చినప్పుడు భయపడుతూ ఉండేదాన్ని. కానీ టేక్ చెప్పేసరికి మేం ముగ్గురం చర్చించుకుని రెడీగా ఉండేవాళ్లం. ఆ ఇద్దరూ కూడా ఎంతో ఫ్రీడం ఇచ్చారు. డార్క్ లుక్‌లో ఉన్న సీన్‌లే ఎక్కువ ఎంజాయ్ చేశాను. సినిమా చూస్తే ఇది మన జీవితంలో జరిగినట్టే అనిపిస్తుంది. ఈ సినిమాలో నెగెటివ్, పాజిటివ్, హీరో, హీరోయిన్లు అని ఉండరు. పరిస్థితులే ప్రభావితం చేస్తాయి.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.